నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 24, జూన్ 2023 | 16 పేజీలు



## కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

రాష్ట్రంలో 45 లక్షల మందికి పెన్షన్లు

మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



2లో...

## హత్య కేసులో ఎనిమిది మందికి
# యావజ్జీవం



- ఒక్కొక్కరికి రూ.4,500 జరిమానా
- శిక్షకు గురైన వారిలో ముగ్గురు మహిళలు
- సంచలన తీర్పు ఇచ్చిన జిల్లా సెషన్స్ కోర్టు

**భువనగిరి ప్రభాతవార్త :** ఓ వ్యక్తి హత్య కేసులో 8 మంది నిందితులకు యావజీవ కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికి రూ.4,500 జరిమానా విధిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి కే మారుతీ దేవి సంచలన తీర్పు నిచ్చారు. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాజాపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన ఐలయ్య, శిక్ష పడ్డ నిందితులు చిన్నాన్న, పెదనాన్నలకు చెందిన కొడుకులు. 2020 సంవత్సరంలో రెండు కుటుంబాల మధ్య ఇంటి ప్రహార గోడ నిర్మాణంలో జరిగిన ఘర్షణలో పాలివాన్లు పారతో దాడి చేయడంతో తలకు తీవ్రమైన గాయమై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజాపేట పోలీసులు ఐలయ్య, నరసయ్య, యాదగిరి, కుమార్, స్వామి, లక్ష్మి, అరుణ, లక్ష్మిలపై హత్య కేసు నమోదు చేసి రిమాండ్ చేశారు. అనంతరం బెయిల్‌పై నిందితులు బయటికి వచ్చారు. మూడు సంవత్సరాలు కేసు నడిచిన అనంతరం శుక్రవారం జిల్లా సెషన్ కోర్టు జడ్జి పై విధంగా తీర్పునిచ్చారు. 2లో...

## భట్టి పాదయాత్ర
# పునఃప్రారంభం

**కేతేపల్లి, ప్రభాతవార్త :** పీపుల్స్ మార్చ్ భట్టి విక్రమార్క పాదయాత్ర పుణప్రారంభమైంది. గత 100 రోజులుగా జరుగుతున్న పాదయాత్రలో 20వ తేది నాడు కేతేపల్లి మండలం కేతేపల్లి గ్రామానికి చేరుకున్నది. తీవ్ర ఎండలు ఉండటం వలన వడదెబ్బకు గురైన భట్టి అస్వస్థకు గురైనారు. గత మూడు రోజులుగా కేతేపల్లిలో డాక్టర్ల సలహా మేరకు వైద్యం చేయించుకుంటూ రెస్ట్ తీసుకున్నారు. తిరిగి శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు భట్టి పాదయాత్ర మొదలైంది.ఈ పాదయాత్రలో భట్టి మాట్లాడుతూ 2లో...



## కేంద్ర ప్రభుత్వ విజయాలపై
# బిజెపి ప్రచారం

- ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు
- ఈ నెల 30 వరకు కొనసాగనున్న ప్రచారం
- ప్రజల నుండి స్పందన లభిస్తుందంటున్న పార్టీ శ్రేణులు



2లో...

**ప్రభాతవార్త, సూర్యాపేట :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రవేశపెట్టిన పథకాలు ఇంటింటికి చేరవేసేందుకు ఈ నెల 22న రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రచారం ప్రారంభించారు. ఈ నెల 30 వరకు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో రెండు రోజులుగా తొమ్మిదేళ్లలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను బిజెపి శ్రేణులు ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలను కలిసి కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో

## దశాబ్దాల ఇక్కట్లకు
# తెర

- రెండు వంతెనల నిర్మాణానికి రూ.4కోట్లు మంజూరు
- ఎమ్మెల్యే చిరుమర్తి చొరవతో తీరనున్న చిరకాల వాంఛ
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు, వాహనదారులు

వివరాలు 2లో..





## అభివృద్ధి పనులపై
## జార్జండ్ ప్రతినిధుల బృందం పరిశీలన

**శ్రీనివాస్‌నగర్(మిర్యాలగూడరూరల్), ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం గ్రామాల సత్వర సమగ్రాభివృద్ధికి అందిస్తున్న నిధులు చేపడుతున్న చర్యలు, జరిగిన అభివృద్ధి పనులు, వాటి అమలు, కలిగిన ప్రయోజనాలు, తదితర అంశాలపై పరిశీలన చేసేందుకు జార్జండ్ రాష్ట్ర జిల్లా పరిషత్ చైర్మన్ ముర్ముదేవి అధ్వర్యంలో వైస్‌చైర్మన్లు, అధికారుల ప్రతినిధుల బృందం అకస్మికంగా శుక్రవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌ని సందర్శించినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ గ్రామీణ పురస్కారాల్లో పలు విభాగాల్లో రాష్ట్రస్థాయిలో అవార్డులు పొందినందున ఇక్కడ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 2లో...



# కేంద్ర ప్రభుత్వ విజయాలపై బిజెపి ప్రచారం



మొదటి పేజీ తరువాయి

కూడా అమలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నారు. నిత్యం ఉదయం 7 గంటల నుండి మద్యాహ్నాం 1 గంటల వరకు ప్రజలను కలుస్తూ ఇళ్ల ముందు గోడలకు బిజెపి స్టిక్కర్లను అంటిస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కొక్కరు రోజుకు 100కు పైగా కుటుంబాలను కలవాలనే లక్ష్యంతో పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు 30-35 లక్షల కుటుంబాలను, 200కుపై ఓటర్లను కలిసే విధంగా కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బహిరంగ సభలు నిర్వహించనున్నందున ఇంటింటి ప్రచారం ముమ్మరం చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నారు. బిజెపి ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ఈ నెల 26న నల్లగొండలో బిజెపి బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తుంగతుర్తి, నల్లగొండ, భువనగిరి, మిర్యాలగూడ, ఆలేరు, దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రాలతో పాటు మండలాల్లో సైతం తొమ్మిదేళ్ల మోదీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు చేరవేస్తున్నారు. సూర్యాపేటలోని ఇమాంపేటలో శుక్రవారం నిర్వహించిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. బిజెపి పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ తన పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని సంకినేని ఆరోపించారు. గ్రామాల్లో బిజెపికి ఆదరణ పెరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. సీసీ రోడ్లు, స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, రైతు వేదికల నిర్మాణం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఏర్పాటు చేశారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించిన నిధులను ఇతర పనులకు మళ్లించారని సంకినేని విమర్శించారు. ధాన్యానికి మద్దతు ధర రూ. 1360 నుండి రూ. 2125కు పెంచిన ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ యోజన, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ఉచితంగా విద్య, వైద్య సౌకర్యాలను కల్పించనున్నట్లు, అర్హులైన నిరుపేదలందరికీ ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన పథకం కింద ఇళ్లు నిర్మించనున్నట్లు సంకినేని వెంకటేశ్వరరావు తెలిపారు. అంతే కాకుండా బిజెపి పార్టీ సిద్దాంతకర్త డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని శుక్రవారం పార్టీ శ్రేణులు నిర్వహించారు. మోతె మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు నూకల పద్మావతిరెడ్డి శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. కోదాడ, హుజూర్‌నగర్, సూర్యాపేట, తిరుమలగిరి, గరిడేపల్లి, నేరేడుచర్ల, నడిగూడెం తదితర చోట్ల మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత తొమ్మిదేళ్లలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసినందున వాటన్నింటిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని బిజెపి నాయకులు పేర్కొన్నారు.

# పీపుల్స్ మార్చ్ భట్టి విక్రమార్క పాదయాత్ర పున:ప్రారంభం





మొదటి పేజీ తరువాయి

కెసిఆర్ ఇచ్చిన హామీలన్ని తుంగలో తొక్కి ప్రజలని మోసం చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ తమ తన కుటుంబ సభ్యులు మాత్రమే తెలంగాణలో బాగుపడ్డారని కాబట్టి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రేపు జరగబోయే ఎన్నికలలో గెలిపించి అధికారంలోకి వస్తే పేద ప్రజలు సన్నకారు రైతులు చిన్న వ్యాపారస్తులు కెజి నుండి పిజి వరకు ఇంగ్లీష్ మీడియంలో ఫ్రీ విద్య రైతులకు రెండు లక్షల ఏకకాలంలో రుణమాఫీ ఇండ్లు లేని వారికిస్థలం ఉన్న వాళ్ళకు ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తాము. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తాము అని భట్టి మాట్లాడడం జరిగింది. పాదయాత్ర కేతేపల్లి నుండి చీకటి గూడెం ఉప్పలపాడు భాగ్యనగరం కొప్పోలు గ్రామం నుండి పాదయాత్ర భీమవరం మీదుగా సూర్యాపేట చేరుకోనున్నది. ఈకార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు రామ్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు వేదాస్ వెంకయ్య, ఎంపిపి పేరుమల్ల శేఖర్ సింగిల్ విండో చైర్మన్ బొల్లా వెంకట్‌రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ దైద రవీందర్ టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కార్యదర్శి యండి యూసఫ్‌జానీ, రాష్ట్ర నాయకులు వేదాస్ శ్రీధర్ కుమార్, మాజీసింగిల్ చైర్మన్ గారపాటి రవీందర్‌రెడ్డి,గాజుల సుకన్య, కంపసాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై జార్ఖండ్ ప్రతినిధుల బృందం పరిశీలన



మొదటి పేజీ తరువాయి

జరుగతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై అధ్యయనం చేసేందుకు వారికి గ్రామపంచాయతీలో జరుగుతున్న పలు శాఖల పనితీరును వివరించినట్లు తెలిపారు. గ్రామంలోని పల్లె ప్రగతిలో భాగంగా పారిశుద్ధ్యం, పర్యావరణం, పల్లె ప్రకృతివనం, మిషన్ భగీరథ, గ్రంధాలయం, వర్మీకంపోస్టు, వైకుంఠదామం, వననర్సరీ, చెట్ల పెంపకం, ఎవెన్యూప్లాంటేషన్, మోడల్‌స్కూల్, స్వయం సహాయక సంఘాలు తదితర అంశాలపై జడ్ సిఇఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి)తో కలిసి క్షేత్ర సందర్శనలో వారికి వివరించారు. గ్రామంలో నైపుణ్యం అభివృద్ధి, డ్రాప్‌ఔట్స్ తగ్గించడంతో ప్రభుత్వ గ్రామపంచాయతీ అభివృద్ధికి కేటాయిస్తున్న నిధుల వినియోగానికి గ్రామసభల పాత్ర, ప్రజాభాగస్వామ్యంతో వనరులపెంపు, స్వయం సమృద్ధి, పాడి పరిశ్రమ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధరంగాలతో పాటు ఉపాధి హామీ పథకం తదితర ప్రభుత్వ పథకాల అమలును కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రతినిధి బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు నిర్మలాదేవి, మంజూదేవి, అనితాసింగ్, బ్రాజ్‌కిషోర్‌తివారి, పంకజ్, సుధీర్‌కుమార్‌మండల్‌తో పాటు అసోసియేట్ ప్రొఫెసర్ అంజన్ కుమార్‌బంజ, తక్విద్దీన్, మనిష్‌జైన్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిటిసి సుజాతబాలునాయక్, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, గ్రామకార్యదర్శి అనిత తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల ఇక్కట్లకు తెర

మొదటి పేజీ తరువాయి



**కట్టంగూర్, జూన్ 23 ప్రభాతవార్త :** దశాబ్దాల కాలంగా వర్షాకాలంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కట్టంగూర్ మండలకేంద్రంలోని అంబేద్కర్‌నగర్,రాంనగర్,అంబటివాగు ప్రజల కష్టాలకు బ్రిడ్జిల నిర్మాణంలో తెరపడనుంది. రెండు బ్రిడ్జిల నిర్మాణానికి నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య చొరవతో రాష్ట్ర ప్రభుత్వం రూ.4 కోట్లు మంజూరయ్యాయి. వర్షాకాలంలో మండలకేంద్రం నుంచి హైస్కూల్ దారి నుంచి అంబటివాగు, రాంనగర్, నల్లగొండకు వెళ్లే దారితోపాటు, సంత నుంచి అంబేద్కర్‌నగర్‌కు వెళ్లే మరోదారిలో కూడా కల్వర్టులు తక్కువ ఎత్తులో ఉండడంతో చిన్నపాటి వర్షానికే నీరు ఉధృతంగా ప్రవహించేది. రాకపోకలు నిలిచి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. స్థానికులు, ఆయా గ్రామాల ప్రజలు హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఆయా ఆవాసప్రాంతాల ప్రజల బాధలు తీరనున్నాయి.ఈ మేరకు బ్రిడ్జిల నిర్మాణానికి రూ.4 కోట్లను నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య మంజూరు చేయించారు. ఈ మేరకు త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రెండు హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తయితే అంబటివాగు, రాంనగర్, నల్లగొండకు వెళ్లే దారితోపాటు, అంబేద్కర్‌నగర్ తదితర ఆవాసప్రాంతాల ప్రజల ప్రయాణం సులభతరం కానుంది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండలకేంద్రంలో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యల చిత్రపటాలకు క్షీరాభిషేక ం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్పీటిసి తరాల బలరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక చొరవతో ప్రజల ఇబ్బందులను గుర్తించి బ్రిడ్జిల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిల ద్వారా నిధులను మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు,మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తిలకు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజల కల నెరవేరనుంది : జడ్పీటిసి బలరామ్



వర్షాకాలం వచ్చిందంటే కల్వర్టులపై నుంచి నీరు ప్రవహించడం వల్ల వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పేవి కాదు. హైలెవల్ బ్రిడ్జి పూర్తయితే రాకపోకలు సులభతరమవుతాయి. బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరవ్వడంతో ఎన్నో ఏళ్ల కల నెరవేరనుంది. సిఎం కెసిఆర్‌కు, మంత్రి జగదీష్‌రెడ్డి,ఎమ్మెల్యే చిరుమర్తిలకు కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ కృతజ్ఞతలు తెలిపారు. కట్టంగూర్ మండల సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయిస్తూ విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.

### ఎమ్మెల్యే చిరుమర్తికి కృతజ్ఞతలు : మార్కెట్ వైస్ చైర్మన్



మండలకేంద్రంలోని హైస్కూల్ నుంచి నల్లగొండకు వెళ్లే దారితోపాటు అంబేద్కర్‌నగర్‌కు వేళ్లేదారులకు బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందని నకిరేకల్ వ్యసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ పేర్కొన్నారు. ఈబ్రిడ్జిల నిర్మాణంతో దశాబ్దాల కాలంగా ఉన్న బాధ తీరనుందని, నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు కట్టంగూర్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# సిసి రోడ్డు నిర్మించి ఇబ్బందులు తొలగించండి

## - అపార్ట్‌మెంట్ వాసులు, స్థానిక ప్రజలు

*నేరేడుచర్లటౌన్ జూన్ 23 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో అత్యధిక జన సంచారం కలిగిన ఎస్ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్‌హాల్ పక్క సందులో ఉన్నరోడ్డు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎస్ఆర్‌కె రెసిడెన్సి పాలక మండలి అధ్యక్షులు భువనగిరి అంజయ్య అన్నారు. శుక్రవారం అపార్ట్‌మెంట్ సభ్యులతో, స్థానిక ప్రజలతో రోడ్డు డ్రైనేజీని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మున్సిపాల్టీ పరిధిలో అతిపెద్ద అపార్ట్‌మెంట్‌లో 42 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం మున్సిపాల్టీకి పన్నుల రూపంలో చెల్లిస్తున్నప్పటికీ మున్సిపాలిటి పాలక మండలి అధికారులు పట్టించుకోవడం లేదని, ఎంత మందికి ఎన్ని విన్నపాలు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఇద్దరు కౌన్సిలర్లు ఉండటంతో దీనిని పట్టించుకోకపోవడం సరైందికాదనిజాన్‌పహాడ్ రోడ్డు నుండి మిర్యాలగూడెం రోడ్డుకు వెళ్లేందుకు ఇదే మార్గంగా వాడుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు స్పందించి



రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త ల క్ష్మణ్, ఈగ శ్రీనివాసరావు, అరిబండి కిరణ్‌కుమార్, రామిశెట్టి రాంబాబు, కందిబండ హరిప్రసాద్, జగిని శ్రీనివాస్, అరిబండి వెంకటేశ్వరరావు, శ్రీరామ్ సత్యనారాయణ, మొక్కపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతలను పూజించడం తెలంగాణ సంప్రదాయం

*కోదాడ రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో నాభిశిల ప్రతిష్టించి పుష్కర కాలం పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం గ్రామంలో జల పూజోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి చింత కవిత రాధారెడ్డి జలబిందెతో ఊరేగింపుగా వచ్చి బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని, గ్రామ ప్రజలను కాపాడే చల్లగా దీవించి కాపాడే చల్లని దేవత, గ్రామ రక్షణ కవచంలా రక్షించే బొడ్రాయి అమ్మవారు అన్నారు. గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంప్రదాయంలో భాగమని, గ్రామ దేవతలు మనకు శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేష్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సోమపంగు అంబేద్కర్, నర్సింగోజు గీత, పద్మ, పొయిలపంగు భిక్షం, అప్పకొండ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

*నేరేడుచర్లటౌన్ జూన్ 23 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్లలోని సిపిఎం పార్టీ కార్యాలయం అరిబండిభవన్‌లో నిర్వహించి న పార్టీ పట్ట ణ కమిటి సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గానికి కేవలం 3వేల ఇండ్లు మాత్రమే రాష్ట్రప్రభుత్వ ం గత తొమ్మిదేళ్ల కాలంలో ఒక్క డబల్‌బెడ్‌రూం ఇల్లు అయినా ఇవ్వలేదని, ప్రభుత్వం తీసుకువచ్చిన గృహలక్ష్మి మార్గదర్శకాలు ప్రజలకు అందుబాటులో లేవని, రాష్ట్రంలో లక్షల మంది ప్రజలు గృహాలు అడుగుతుంటే పదు ల సంఖ్యలో ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పడం విచారకరమన్నారు. సిమెంట్, స్టీల్, మాన్‌పవర్, గృహ వినియోగ పనిముట్ల వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, గృహలక్ష్మి పథకం ద్వారా ఇచ్చే రూ.3లక్షలు ఏ మాత్రం



సరిపోవని వాటిని రూ.5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ పట్టణ కమిటి కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, ఆనె గంటి మీనయ్య, ఎస్.కె.హాఫీజ్, ఎడ్ల సైదులు, కొండపల్లి వరలక్ష్మి, సిహెచ్.కృష్ణవేణి, సట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఇంటింటి ప్రచారం

*నడిగూడెం, జూన్ 23 ప్రభాతవార్త*



మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలం లోని చెన్నకేశవాపురం గ్రామంలో బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దున్నా సతీష్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈ పథకాలను రాష్ట్రంలో కూడా సమర్ధవంతంగా అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు రవి, నాగేంద్ర, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# అధ్వాన్నస్థితిలో ఉన్న 50 అడుగుల రహదారి

## - ఇబ్బందుల్లో పాదచారులు, వాహనచోదకులు

*నేరేడుచర్లటౌన్ జూన్ 23 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని శిశుమందిర్ సమీపంలో ఉన్న 50 అడుగుల రహదారి అద్వాన్నస్థితిలో ఉండటంతో పాదచారులు, వాహన చోదకులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు కాలువలు, సిసి రోడ్డు లేక అభివృద్ధికి నోచుకోకపోవడం, మామూలు చిన్నపాటి వర్షానికే రహదారిపై నుండి అలుగు పారినట్టుగాతయారై ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఈ రహదారికి పక్కనే ఉన్న పాత నేరేడుచర్ల రోడ్డు డ్రైనేజీ పనులలో జాప్యం వలన పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. రహదారిని ఆక్రమించి అక్రమ కట్టడాలు కూల్చకపోవడం వలన ప్రధాన సమస్యగా తయారైంది. పాత నేరేడుచర్లకు వెళ్లే రోడ్డు పక్కన డ్రైనేజీ కోసం తవ్విన గుంతలు అలాగే వదిలేయడంతో, పనుల జాప్యంతో గుంతలు అలాగే ఉండటంతో పాదచారులు, వాహనదారులు తీవ్రఅసౌకర్యానికి గురవతున్నారు. పాదచారులు, వాహనచోదకులు వాటిల్లో పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు, వార్డుల ప్రజలు, 50 అడుగుల రహదారి పరిరక్షణ సమితి ప్రతినిధులు కోరుతున్నారు.

# రేవూరులో 28న ఆలయాల భూముల కౌలు బహిరంగ వేలం


*మేళ్ళచెరువు జూన్ 23 ప్రభాతవార్త*

మండలంలోని రేవూరు గ్రామంలోగల దేవాలయాల భూములను రైతులకు కౌలుకు ఇచ్చేందుకు ఈనెల 28వ తేది ఆలయ ప్రాంగణాలలో బహిరంగ కౌలువేలం కార య క్రమాన్ని నిర్వహిస్తున్నామని కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొ ండారెడ్డి శుక్రవారం తెలిపారు. రంగస్వామి దేవాలయమునకు ఉన్న 17 ఎకరాల 22 గుంటలు, ఆంజనేయస్వామి దేవాలయంకు ఉన్న 13 ఎకరాలు, వేణుగోపాలస్వామి దేవాలయంకు ఉన్న 9 ఎకరాల 8 గుంటలు, సిద్ధిలింగేశ్వర స్వామి దేవాలయంకు ఉన్న 9 ఎకరాల 22 గుంటలు రైతులకు కౌళ్లకు ఇస్తామని ఆసక్తిగల రైతులు బహిరంగ వేలంలో పాలొ ్గని కౌలు హక్కు పొందగలరని దేవాలయాల కార్యనిర్వహణ అధికారి తెలిపారు.

# ఓజో ఫౌండేషన్‌తో పేదవారికి చేయూత

*మఠంపల్లి జూన్ 23 ప్రభాతవార్త*

ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక మంది పేదవారికి ఆర్థిక



చేయూతనందిస్తున్నామని ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఒక వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించి ఫౌండేషన్ ఆధ ్వర్యంలో వధువుకు పట్టుచీరెను అందించారు. అనంతరం మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని, ఫౌండేషన్ పేదవారికి అండగా ఉంటుందని ఆయ న అన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజిగౌడ్, యాసారపు సుధాకర్, సాయిబాబా, బొమ్మకంటి సైదులు, వెంకన్న, వినయ్‌గౌడ్, నాగరాజు, మిస్సి, జయభారత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

## -రైతు సంఘాల డిమాండ్

*మేళ్ళచెరువు జూన్ 23 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో శుక్రవారం రైతుసంఘాల ఆధ్వర్యంలో రైతులందరి బ్యాంక్ రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి వాగ్దానంను అమలు చేయాలని, వెంటనే రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ అధికారి మంత్రిప్రగడ శశిధర్‌కు అందజేశారు. ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, బ్యాంక్ రుణాలు మాఫీ చేయాలని రైతు సంఘం నాయకులంతా నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ముఖ్యులు పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, బుజ్జి, బ్రహ్మం, ఆదినారాయణ, అశోక్, సైదా,మోహన్‌రెడ్డి, శంకర్, రాములమ్మ, లక్ష్మమ్మతోపాటు అనేక మంది రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

*కొండమల్లేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త*



ఎంఆర్‌పిఎస్ దేవరకొండ నియోజక వర్గ ఇంచార్జి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని గాజీనగర్ గ్రామపంచాయితీ ఎంఆర్ పిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పేట రమేష్; ఉపాధ్యక్షుడిగా బూడిగపాక రవి, ప్రధాన కార్యదర్శిగా వంగూరి లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా పేట రాజు ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎం.గోపాల్, అంకూరి నాగరాజు, మారేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం : నూకల పద్మావతిరెడ్డి

మోతె, జూన్ 23, (ప్రభాతవార్త):



బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని కోదాడ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి నూకల పద్మావతిరెడ్డి అన్నారు. బీజేపీ జాతీయ అదిష్టానం ఆదేశాల మేరకు మహజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలం లోని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కేంద్ర ప్రభుత్వ ప్రగతి, సాదించిన అభివృద్ధి ప్రవేశపెట్టిన పథకాల కరపత్రాలను పంపినీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిదులతోనే రాష్ట్రంలో గ్రామ పంచాయితీల అభివృద్ధి జరుగుతుందని, ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యక్షులు కొడిశ వెంకన్న, నాగం వెంకటేశ్వర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించాలి

### ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో సంకినేని

ఆత్మకూర్ఎస్, జూన్ 23, (ప్రభాతవార్త):



కేంద్ర ప్రభుత్వం నిదులతోనే గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని బీజేపీ ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇస్తలాపురం గ్రామంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటింటికి వెళ్ళి నరేంద్ర మోడీ సాధించిన విజయాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లకు, స్మశాన వాటికకు, డంపింగ్ యార్డులకు, రైతు వేదిక నిర్మాణాలకు, హరితహారానికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిదులను ఇస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులకు ఏడాదికి 6000 రూ. ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పందిరి రామిరెడ్డి, కర్నాటి కిషన్, తైడి సారయ్య, ఎండి అస్లం పందిరి మాధవరెడ్డి, గండం యాదయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, పల్స మల్సూర్, చందు నాయక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పోషక ఆహారం సక్రమంగా అందించాలి: సీపీడీఓ

ఆలేరు, జూన్ 23, (ప్రభాతవార్త):



గర్భిణీలకు పోషక ఆహారం సక్రమంగా అందించాలి అని ఆలేరు అంగన్వాడి ప్రాజెక్ట్ సీపీడీఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సిపల్ 6వ వార్డు బహదూర్ పేటలో మహాసభను అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీడీపీఓ చంద్రకళ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు సమతుల ఆహారం తీసు కోవాలని ఐరన్ టాబ్లెట్స్ యొక్క ప్రాముఖ్యతను రక్త హీనత వలన కల్గే నష్టాల గూర్చి అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులతో అక్షరా భ్యాసము చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ, ఆయ జీ. పుష్పమ్మ, చిన్నారుల తల్లులు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంప్రదాయం : మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్, జూన్ 23, (ప్రభాతవార్త):

గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ రాష్ట్ర సంప్రదాయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి తన స్వగృహంలో వీరుల పండుగ నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలు, నాయకులతో కలిసి విందరాగించారు. అనంతరం గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని నాయకులందరు కలిసి కట్టుగా పని చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో గ్రామంలో అత్యధికముగా ఓట్లు వచ్చేలా చూడాలని కోరారు. గ్రామానికి విచ్చేసిన మంత్రికి బాజా భజంత్రి నడుమ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, మండల పార్టీ అధ్య



క్షులు దొంగరి యుగేందర్, ఉపసర్పంచ్ బిజీగా గోపి, నాయకులు జూలకంటి రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గోపిరెడ్డి, శ్రీనివాస్, గుర్రం అమృతరెడ్డి, కీర్తి వెంకట్‌రావు, బైరెడ్డి శ్రీనివాస్, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మామిడి పరంధా ములు, నారాయణగోపిరెడ్డి, కొండమిది వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సైదమ్మ లేని లోటు కుటుంబానికి తీరనిలోటు: మంత్రి జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్, జూన్ 23, (ప్రభాతవార్త):

మామిడి సైదమ్మలేని లోటు కుటుంబానికి తీరనిలోటు అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మామిడి సైదమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. కుటుంబా నికి ప్రగాడ సానుబూతి తెలియజేశారు. అదేవిధంగా అంతకు ముందు చీదేళ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బాల వెంకన్న అనారోగ్యానికి గురి కాగా ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, గ్రామసర్పంచ్ బైరెడ్డి



శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి పరందాములు, పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగందర్, నాయకులు మామిడి అంజయ్య, పొదిల నాగార్జున పొంతటి మల్లారెడ్డి, చిట్టెపు నారాయణరెడ్డి, గజ్జల దర్మారెడ్డి, కట్ల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

పెన్‌పహాడ్, జూన్ 23, (ప్రభాతవార్త):




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ రామచంద్రరెడ్డి, మండల అధ్యక్షులు రంగినేని లక్ష్మీకాంతరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ శేషగిరిరావు, ఏఎస్ఐ వెంకటరత్నంలకు పలు డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మండల కేంద్రంలో వయోవృద్ధుల ఆశ్రమం ఏర్పాటు చేయాలని, వేదింపుల బారిన పడుతున్న వృద్ధులను కాపాడాలని, తల్లిదండ్రులకు అన్నం పెట్టకుండా హింసకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంఘం నాయకులు గజ్జల ధర్మా రెడ్డి, రామకృష్ణారెడ్డి, వరకాల అంజయ్య, ఎడవల్లి సత్య నారాయణరెడ్డి, ఒగ్గు ప్రవీణ్, గార్లపాటి జగన్‌రెడ్డి, మోహన్‌రావు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

ఆలేరు, జూన్ 23, (ప్రభాతవార్త):



డాక్టర్ శ్యామసుందర్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు జహంగీర్ మాట్లాడుతూ అఖండ భారతావని నినాదాన్ని ఎలుగెత్తి చాటిన నిజమైన దేశభక్తుడు జనసంఘ్ వ్యవస్థాపకులు, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రాణం త్యాగం చేసిన అమరవీరుడు ఏ దేశ్ మేదో విధాన్, దో ప్రదాన్, దో నిషాన్ నహి చలేంగే అని నినాదించి సమున్నత, సమైక్యత భారత్‌కోసం పోరాటం చేసిన మహోన్నత దేశభక్తుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు పులిపలుపుల మహేష్, కటకం రాజు, ఉపాధ్యక్షులు జెట్ట సిద్దులు, కార్యదర్శులు అయిలి సందీప్, కుడికాల మురళి సీనియర్ నాయకులు పత్తి రాములు, బందెల సుభాష్, పూల హనుమంత్, సోమయ్య, కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, జూన్ 23 (ప్రభాతవార్త

మ ండలంలోని చెన్నకేశవాపురం సిఎస్‌సి కేంద్రంలో సర్వీస్ సేవలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిఎస్‌సి ఈ గవర్నెన్స్ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ శ్రీచరణ్ బ్యాంకింగ్, అగ్రికల్చర్, హెల్త్ ఇన్సూరెన్స్, పెన్షన్, టెలీలా సర్వీస్‌లు గ్రామంలో అందుబాటులో ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరతా అభియాన్ పథకం కింద ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు డిజిటల్ అక్షరాస్యత ప్రశంసా పత్రాలు అందజేశారు. గ్రామీణ ప్రజలు ఉచిత న్యాయ సలహాలు పొందడానికి టెలీలా పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మాచర్ల శ్రీనివాస్‌బాబు, సర్పంచ్ కలకొండ పుల్లమ్మ, కార్యదర్శి ఉపేందర్, సిఎస్‌సి కేంద్ర నిర్వాహకులు మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి ఉత్తమ్‌పై అసత్య ప్రచారాలు చేస్తే తీవ్ర పరిమాణాలు - జుట్టుకొండ సత్యనారాయణ

*గరిడేపల్లి, జూన్ 23, ప్రభాతవార్త*

ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఎవరైనా అసత్య ప్రచారాలు చేపడితే తీవ్ర పరిమాణాలుంటాయని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్టుకొండ సత్యనారాయణ హెచ్చరించారు. గరిడేపల్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఎవరైనా రాజకీయపరమైన తప్పుడు ప్రచారాలు చేస నట్లయితే సహించేదిలేదన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు చేపట్టే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నత ఉద్యోగం వదిలి కాంగ్రెస్‌పార్టీ సిద్దాంతాలు నచ్చి కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి వీర విధేయుడైన ఉత్తమ్ కుమార్‌రెడ్డి పై అసత్య ప్రచారాలు మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవాల్సి వస్తుంద ని తెలిపారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యం కారణంగా బయటకు రావడం లేదని త్వరలో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన తెలిపారు. సమావేశంలో బాల్దూరి అంజయ్య, చిత్తలూరి వెంకటేశ్వర్లు, ముత్తినేని సురేష్, పెండెం వీరస్వామి, బాదె నర్సయ్య, కీత వెంకటేశ్వర్లు, రేఖ వెంకట నర్సయ్య, నాగులు మీరా, పలువురు ఉత్తమ్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ

*కోదాడ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*



కోదాడ నియోజకవర్గ ప్రజల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బిఎస్పీ పార్టీ అని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాసరావు అన్నారు. బండ లక్ష్మీపురం గ్రామంలో సబ్బండ వర్గాలకు చెందిన వడ్డెర, యాదవులు, ముస్లింలు 30 కుటుంబాల సభ్యులకు బిఎస్పీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్పీ పార్టీ ప్రజల తరపున పోరాడుతుంటే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేశారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడ జరిగాయని ప్రశ్నిస్తే అధికారులు నోరు మెదపడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాల గురించి ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో చింతల రమేష్, నూక గోపాలస్వామి యాదవ్, ఖాసిం, మునుకుంట్ల శంకర్, ఆది, కాంపాటి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

*కోదాడ రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన కట్టెకోల పుల్లయ్యగౌడ్ తీవ్ర అనారోగ్యంతో భాదపడుతుండడంతో విషయాన్ని తెలుసుకున్న ఎన్‌ఆర్‌ఎస్ నకిరేకంటి సత్యకిరణ్–అర్చన దంపతులు నకిరేకంటి రవికాంత్ జ్ఞాపకార్థం పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భాదిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పందిరి ఫౌండేషన్ ఛైర్మన్ పందిరి నాగిరెడ్డి భాదితుని మందుల కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో వారి కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారులు ఎస్ఎస్‌రావు, సభ్యులు రమేష్, జలంధర్, సైదా, సతీష్, నరసింహారావు, శంకర్, శ్రీను, ప్రేమ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కెటాయించాలని - కొండా సైదులు

*గరిడేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త*



మండలంలోని జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కెటాయించాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండ సైదులుగౌడ్ కోరారు. గరిడేపల్లిలో శుక్రవారం ఆయన విలేక రులతో మాట్లా డుతు మండలంలో ఎలాంటి వేతనాలు లేకుండా ఎంతోకాలం నుంచి జర్నలిస్టులుగా పని చేస్తున్నారని తెలిపారు. సామాజిక సేవ అందించే భాగంలో జర్నలిస్టు వృత్తిని ఎంచుకుని పని చేస్తున్నారని తెలిపారు. ఈవృత్తిపై ఇష్టంతో ఎంతో మంది జర్నలిస్టుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిరంతరం పనిచే స్తున్నారని తెలిపారు. హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానం పూడి సైదిరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని హుజుర్‌నగర్‌లో ఇటివల జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కెటాయించిన విధంగానే మండలంలో పనిచేస్తున్న విలేకరులకు ఇళ్ల స్థలాలను కెటాయించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3లక్షల రూపాయల పథకాన్ని అందించాలని ఆయన కోరారు. మండలంలో అవసరమైన ప్రభుత్వ భూమి లభ్యంకాని పక్షంలో నియోజకవర్గమైన హుజుర్ నగర్‌లో అందరికి ఒకేచోట ఇండ్ల స్థలాలను కెటాయించి జర్నలి స్టు కాలనీగా నామకరణం చేయాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడలేని విధంగా హుజుర్ నగర్‌లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కెటాయించి అందరికి ఆదర్శంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి నిలవడం ఎంతో అభినందనీయమన్నారు. జర్నలిస్టుల ఇబ్బంది లను, కష్టాలను, సమస్యలను గుర్తించి ఎమ్మెల్యే వారికి అండగా నిలిచేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ముచ్చర్ల గోపాలకృష్ణ, తాటికొండ లక్ష్మణ్, మేకపోతుల వెంకటే శ్వర్లుగౌడ్, నట్టె కోటేశ్వరరావు, ఎల్లావుల వెంకటేష్, కదారి వెంకటేశ్వర్లు, కొలిపాక జగదీష్, చాగంటి వీరయ్య, రావుల వెంకన్న, శివ, బరిగెల విజయ్‌కుమార్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

*కోదాడ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*



ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రశ్నించే వారిని, ఉద్యమాలు చేసే వారిని కేసులు పెట్టి జైళ్లో చిత్రహింసలు పెడుతున్న ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని పలువురు అఖిలపక్ష, ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు అధ్యక్షతన పబ్లిక్ క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వ పాలనపై ప్రశ్నించే వారిని, ప్రజా స్వామ్య వాదులను, మేధావులను దేశద్రోహం కేసులు పెట్టే దుర్మార్గమైన ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ఉపా చట్టంపై అరెస్టు చేసిన వారందరినీ వెంటనే భేషరతుగా విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఉపా చట్టం రద్దుకై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, పార సీతయ్య, వక్కవంతుల కోటేశ్వరరావు, ప్రసాద్, బంగారు నాగమణి, తోట రంగారావు, మేకల శ్రీనివాసరావు, పిల్లుట్ల శ్రీనివాస్, రాయపూడి చిన్ని, ముత్తినేని సైదేశ్వర రావు, ముత్యాలు, నంబూరి సూర్యం, నరసింహారావు, రాఘవ రెడ్డి, ఉప్పగండ్ల శ్రీను, నాగేందర్‌రెడ్డి, ముత్తవరపు రామారావు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన అభినవ్

*కోదాడ రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*



క్రీడా స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప క్రీడాకారుడు మేకల అభినవ్ అని పలువురు పట్టణ ప్రముఖులు పేర్కొన్నారు. శుక్రవారం మేకల అభినవ్ 33వ జయంతి సందర ్భంగా పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి వారి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అభినవ్ స్ఫూర్తితో కోదాడ నుండి భావి క్రీడాకారులు చెస్‌లో రాణించాలన్నారు. కోదాడ ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన అభినవ్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తవరపు పాండరంగారావు, పార సీతయ్య, వంగవీటి రామారావు, రావెళ్ల సీతారామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, ముత్తినేని సైదేశ్వరరావు, షేక్ నయీం, చింతాబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, పంది తిరపయ్య, నామా నర్సింహారావు, బాగ్దాద్, పత్తిపాక జనార్ధన్, చందర్‌రావు, కాంపాటి శ్రీను, దొంగరి శ్రీనివాస్, గంధం పాండు, కొమరగిరి రంగారావు, నిరంజన్‌రెడ్డి, తిపిరిశెట్టి రాజు, ఉప్పగండ్ల శ్రీను, బొల్లు రాంబాబు, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టణ నూతన సీఐగా రాము

### పట్టణ నూతన సీఐకి విష్ణుబొట్ల ఆశీర్వాదం

*కోదాడ రూరల్, జూన్ 23 ప్రభాతవార్త*



కోదాడ పట్టణ నూతన సీఐగా హైద్రాబాద్ నుండి బదిలీపై వచ్చిన రాము శుక్రవారం భాద్యతలు తీసుకున్నారు. కాగా త్రిశక్తి శాంభవి పీఠం అధిపతి, దేవీ ఉపాసకులు, పట్టణ ప్రముఖ వేదపండితులు విష్ణుబొట్ల హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్చరణాలతో దుర్గామాత అమ్మవారి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపిన కంకణాలు కట్టి అమ్మవారి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని పసుపు, కుంకుమ, శాలువా, పూలదండలతో వేద ఆశీర వ్చనాలు అందించి దీవించారు. శాంతి భద్రతలలో పట్టణ ప్రజలందరికీ వారు సేవలు అందించి కోదాడ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా ఓరుగంటి ప్రభాకర్

*కోదాడ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జిగా ఓరుగంటి ప్రభాకర్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నియోజకవర్గంలో టిడిపిని బలోపేతం చేయాలని వారు కోరారు. ఓరుగంటి ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అందరినీ కలుపుకుపోతానని, పార్టీ బలోపేతానికి నిరంతరం నా సహకారం అందిస్తానని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా నియమించుటకు సహకరించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ముత్తినేని సైదేశ్వరరావు, భయ్యా నారాయణలకు, అన్ని మండలాల కన్వీనర్లకు, వివిధ హోదాల్లో పనిచేస్తున్న నాయకులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# హామీలు నెరవేర్చని కెసిఆర్‌ను గద్దె దించాలి: పల్లపు బుద్దుడు

**చిట్యాల రూరల్, జూన్ 23 ప్రభాతవార్త**

నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కి ఏ ఒక్క హామీని నెరవేర్చని సీఎం కెసిఆర్‌ను గద్దె దించాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు పిలుపునిచ్చారు. మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రధానిగా నరేంద్ర మోదీ తొమ్మిదేళ్ల కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి అందజేస్తూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన, పేదల సంక్షేమం వైపు అడుగులు వేస్తూ దేశాభివృద్ధికి నరేంద్ర మోదీ అహర్నిశలు



కృషి చేస్తూ అవినీతిరహిత పాలనను కొనసాగిస్తున్నారని పేరొ ్కన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి మద్దతుగా 9090902024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు. అంత్యోదయ స్ఫూర్తితో పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పీఎం ఆవాస్ యోజన, కిసాన్ యోజన, ఫసల్ భీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులు, పీఎం కృషి సించాయి యోజన, పీఎం ఉజ్వల యోజన, స్వచ్ఛభారత్ మిషన్, ముద్ర యోజన వంటి ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తుందని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నకిరేకల్ ఎస్సీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, మీడియా సెల్ కన్వీనర్ ఉయ్యాల లింగస్వామిగౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పొలిమెర రాంకుమార్, బూత్ కమిటీ అధ్యక్షులు ఈదుల పవన్, యాదయ్య, శ్రీను, మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి

**చిట్యాల రూరల్, జూన్ 23 ప్రభాతవార్త**

సమైక్య భారతావని కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు రాచకొండ నరేష్, గరిషె లింగస్వామి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళి ఘటించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశం మొత్తానికి హిందువులకు, ముస్లింలకు ఒకే విధమైన పౌరసత్వం ఉండాలని ఉద్ఘాటించారన్నారు. కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ను, కాంగ్రెస్ పార్టీ విధానాన్ని, దేశ విభజన, బెంగాల్ విభజనను ఆయన వ్యతిరేకించారన్నారు. ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే ప్రధాని అంటూ ఏక్ భారత్ అనే నినాదంతో అందరినీ ఏకతాటిపై తీసుకురావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి



అని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నీల నర్సింహ, సీనియర్ నాయకులు మైళ్ల పరమేష్, యెల్లంకి లక్ష్మణాచారి, గరిషె ఎల్లయ్య, బుస్సు నరసింహ, అన్నెబోయిన సైదులు, కళ్లెం రమేష్, నల్లగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు

**చిట్యాల, జూన్ 23 ప్రభాతవార్త**

సా ్వతంత్ర్య సమరయోధుడు, జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి చిట్యాల మున్సిపాలిటీలో బిజెపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బలిదాన్ దివస్ సందర్భంగా శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ శ్యాంప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జి చికిలం మెట్ల అశోక్, పట్ట ్ణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్నగౌడ్, నాయకులు గోగికారి సారంగం, అమరోజు సందీప్, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు మరువలేనివి

**చిట్యాల రూరల్, జూన్ 23 ప్రభాతవార్త**



దేశ సమగ్రతకు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పురస్కరించుకుని బలిదాన్ దివస్ కార్యక్రమాన్ని బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖర్జీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తులసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ జమ్మూకాశ్మీర్ ప్రత్యేక ప్రాతిపదికను వ్యతిరేకించేవారని తెలిపారు. ఏక్ దేశమే దో ప్రధాన్, దో విధాన్ ఔర్, దో నిషాన్ నహీ చలేగా అన్ని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్సీ మోర్చా నక ిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ కోరబోయిన లింగస్వామి, మీడియా సెల్ కన్వీ నర్ ఉయ్యాల లింగస్వామిగౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పొలిమెర రాంకుమార్, బూత్ కమిటీ అధ్యక్షులు ఈదుల పవన్, చింతకాయల రాము, మల్లేష్, యాదయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాల సాహిత్యం విద్యార్థులు మేథో వికాసానికి దోహదం: కృష్ణ కౌండిన్య

**చిట్యాల రూరల్, జూన్ 23 ప్రభాతవార్త**

బాలసాహిత్యం విద్యార్థుల మేథో వికాసానికి దోహదమవుతుందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ సంగీత విద్వాంసులు, కవి, రచిత, డాక్టర్ ముడుంబై పురుషోత్త మాచార్య రచించిన వెన్నెల కుప్పలు అనే బాల గేయాల పుస్తకావిష్కరణ సభ శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి తండు కృష్ణ కౌండిన్య ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అక్షరం, పుస్తకంతోనే సమాజ పురోగతి సాధ్యమని అభి ప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి బాల సాహిత్యం గేయాలు, కథలు ఉపయోగ పడతాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దోకూరి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సభలో పదవ తరగతి విద్యార్థిని వెన్నపూసల భవ్య పుస్తకాన్ని ఆవిష్కరించగా పాఠశాల పూర్వ విద్యార్థి, రచయిత, సాగర్ల సత్తయ్య సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రచయిత పెరుమాళ్ల ఆనంద్, పొట్టబత్తుల రామకృష్ణ, యాదయ్య, సూర్య ప్రకాష్, నీరజ, బిఆర్ రాజు, శీలం మధుసూదన్, జయశ్రీ పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.టి కోటిరెడ్డి

**గుర్రంపోడ్, జూన్ 23, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండలం, పాల్వాయి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ యువజన నాయకులు మారెపాక గిరి తండ్రి మారెపాక మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యం.సి. కోటిరెడ్డి పరామర్శించారు. వీరితో పాటు జెడ్పిటిసి గాలి రవికుమార్‌గౌడ్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, ఉట్లపల్లి సర్పంచ్ మదర్ష, మండల రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ బల్గురు నగేష్ గౌడ్, మాజీ యంపిటిసి శ్రీరాములు, మండల బిఆర్ఎస్ నాయకులు పానుగంటి నరసింహారావు, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణ, యువ నాయకులు గిరిగౌడ్, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి గురుకుల డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపల్‌గా రవీంద్రచారి

**నాగార్జునసాగర్,జూన్23, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్‌లోని మహాత్మాజ్యోతిబాపూలే బిసి గురుకుల డిగ్రీ కళాశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా రవీంద్రచారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో సూర్యాపేట విధులు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రగతి బాటలో నడిచేందుకు మార్గ నిర్దేశంచేస్తూ కళాశాలకు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తాం అని అన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# అక్షయ పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక

**- విద్యార్థినిని అభినందించిన ఎస్సై ఉపేంద్రచారి**

చొప్పదండి ప్రభాతవార్త: దక్షిణ భారత దేశంలో విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిన చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన అక్షయ పాఠశాల విద్యార్థి ముద్దం ప్రసన్న ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి తెలిపారు. ఈ మేరకు చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి విద్యార్థి ముద్దం ప్రసన్నను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పాఠశాలనుండి నవోదయకు ఎంపిక కావడం హర్షనియమని అన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశలోనే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుల సూచనల మేరకు విద్యారంగంలో రాణించి భవిష్యత్తులో స్థిరపడాలని సూచించారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కీర్తిని గడించి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవోదయ శిక్షణ ఉపాధ్యాయులు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యలక్ష్మిని తనికి చేసిన ఎంపిపి

**చొప్పదండి ప్రభాతవార్త:**

పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో ప్రతిష్టాత్మకంగా చెపడుతున్న ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని ఎంపిపి చిలుక రవీందర్ శుక్రవారం ఆకస్మికంగా తనికి చేసి పర్యవేక్షించారు. ఈ సంద ర్బంగా ఆయన మాట్లాడుతూ గర్బిణి స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి మంచి పోషక ఆహారాన్ని అందించడం హర్షనియమన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన గర్బిణీ స్త్రీలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించారు .ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, మెడికల్ ఆఫీసర్ డా. రమాదేవి, సి.హెచ్.ఒ ప్రసాద్, పలువురు వైద్య సిబ్బంది అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమ ఉనికిని కాపాడిన కేకే ఎక్కడ... ఆ ఉనికినే కోల్పోయిన నివ్వెక్కడ..

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్

*తంగళపల్లి, ప్రభాతవార్త :*





తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రాజకీయ భవిష్యత్తు ఒక్కసారి చూసుకో ఆగయ్య కేకేకు వెన్నుపోటు పొడిచి కేటీఆర్‌కు టికెట్ ఇచ్చిన పార్టీ మీది కాదా అని ప్రశ్నించారు. ఉద్యమ ద్రోహులకు పట్టం కట్టిన చరిత్ర మీ బీఆర ఎస్ పార్టీది అని, జిల్లా ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి కేకే ఉద్యమ సమయంలో నువ్వు ఎక్కడున్నావో యాది చేసుకో అన్నారు. అరిగిపోయిన టేప్ రికార్డర్ ఎవరో ప్రజలందరూ గమనిస్తున్నారని, మీ అన్యాయాలను వారి మనసుల్లో రికార్డు చేసుకుంటున్నారు అన్నారు. మీ కొడుక్కి ఎంబీబీఎస్ సీటు ఫ్రీగా ఇప్పించుకున్నవు కానీ మిగతా నిరుపేదల పిల్లల సంగతేంది, నీ మండలంలో 12 ఎకరాల భూమిని అన్యాయంగా కబ్జా చేసింది వాస్తవం కాదా అని మండిపడ్డారు. మీ మండలంలో సంపులో పడి పాప చనిపోతే కాంట్రాక్టర్‌ను బెదిరించి అతని దగ్గర డబ్బులు తీసుకున్నది వాస్తవం కాదా అన్నారు. నీతివంతమైన పాలన అందిస్తే ప్రజలు ఆదరిస్తారు..ఇలాంటి నీచపు పనులు చేస్తే కాదు అన్నారు. మేము విసిరిన సవాల్ స్వీకరించి రా దమ్ముంటే.. దమ్ముంటే ఎన్నికలకు మూడు నెలల ముందు వైన్స్ షాపులు బందు పెట్టి ఎలక్షన్లోకి రండి ఇంకోసారి కేకే మహేందర్‌రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే తీవ్ర పరిణామాలు ఉంటాయి, మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే మీ అన్యాయాలను బయటపెడతాం, ప్రజాక్షేత్రంలో బుద్ధిచెబుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్, నెరెల్ల నరసింగం, శ్రీకాంత్, పర్శరాం, మునిగల రాజు, బాలు, బండి పర్శరాం, భరత్, సలీం, తిరుపతి, శ్యామ్, పయ్యావుల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# మిడ్ మానేరు ముంపు గ్రామాల త్యాగాలు వెలకట్టలేనివి...

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత కేకే మహేందర్‌రెడ్డి..

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, భవిష్యత్తులో బీఆర ఎస్‌కు ఓటమి తప్పదన్నారు. ఆరోగ్యశ్రీ రావాలన్నా, రైతు రుణమాఫీ జరగాలన్నా, పేదలకు ఇల్లు రావాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముంపు గ్రామాల ప్రజలకు సంవత్స రంలోపే న్యాయం చేస్తామన్నారు. చీర్లవంచ గ్రామ ప్రజల బతుకులను ఛిద్రం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రశ్నిస్తామనే భయంతోనే పోలీసు పహారాలో పర్యటనలు, సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్యలు ఆగలే..బతుకమ్మ చీరలలో వాళ్ళ బతుకులు మారలే అన్నారు. మంత్రి కేటీఆర్‌కు ఎన్నికలు రాగానే కుల సంఘాలు గుర్తుకు వస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇంట్లో అందరికీ పెన్షన్‌లు ఇస్తే బిఆర్ఎస్ ప్రభుత్వంలో పరిస్థితి మారిందన్నారు. ప్రజలందరికీ మద్యానికి బానిసలను చేసి..అరాచక పాలన చేస్తున్నారు అన్నారు. సీఎం కేసీఆర్ పల్లెకో బెల్ట్ షాపు, బార్లు తెరిచి తెలంగాణ ప్రజల బతుకులను అన్యాయం చేస్తుండు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్, భూపతి, శ్రీనివాస్, శ్రీకాంత్, పర్శరాం, మునిగల రాజు, బాలు, భరత్, గంగు మహేష్, కొండయ్య, ప్రభాకర్‌రావు, చంద్రరావు, రాజిరెడ్డి, మల్లయ్య, సాయి, గ్రామశాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు వెంటనే 10 వేల పరిహారాన్ని అందించాలి..


*వేములవాడ, ప్రభాతవార్త :*



వడగండ్ల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 10 వేలు నష్టపరిహారం వెంటనే అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో రెండేళ్లు నాలుగేళ్ల క్రితం వడగండ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతన్నను కూడా ఆదుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభమై వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతుంటే రైతుబంధు ఇంతవరకు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. వడ్ల కొనుగోలు అమ్మకాలలో ఇబ్బంది పడ్డ రైతాంగానికి సకాలంలో డబ్బులు ఇవ్వలేని పరిస్థితి అధిక తూకంతో వడ్లు కొనుగోలు జరిగి నష్టపోయిన రైతును ఈ ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ వడగండ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ముందు ఎన్నికలు ఉన్నాయని వచ్చి పరామర్శించి ఎకరాకు 10 వేలు ఇస్తామన్నారు కానీ అవి ఇంకా రైతులకు అందలేదన్నారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ మాట్లాడుతూ రైతుల ఖాతాలో డబ్బులు పడ్డాయి చూసుకో అన్నారు కానీ రైతుల ఖాతాలో వడగండ్ల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు సంబంధించిన డబ్బు పడలేదన్నారు. వెంటనే వడగండ్ల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు రైతులకు రుణమాఫీ చేయాలని అలాగే రైతులకు విత్తనాలు ఎరువులను అందుబాటులో ఉంచి నకిలీ విత్తనాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

# ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానాలు

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని కిరాణదారులు, ప్లాస్టిక్ ఏజెన్సీలు ప్లాస్టిక్ కవర్లు వాడినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్ అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో దుకాణదారుల నుండి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు రోడ్లపై చెత్త వేయకూడదని, దుకాణాల ముందు చెత్త డబ్బా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేదించి బట్ట సంచులను వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

*కోరుట్ల, ప్రభాతవార్త*

సీనియర్ సిటీజన్స్ కోసం ప్రభుత్వం డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘ కార్యాలయంలో ప్రపంచ వయోధికుల వేధింపుల నివారణ వారోత్స వాల సందర్భంగా వయోధికుల రక్షణ, పోషణ సంక్షేమ చట్టం- అవగాహన అనే అంశంపై సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్ 21ప్రకారం వయోధికుల ప్రాణాలు, ఆసుతలకు పోలీసు శాఖసంపూర్ణ రక్షణ కల్పించాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్‌లో సీనియర్ సిటీజన్స్ ప్రతినిధులు, స్టేషన్ అధికారితో కూడిన వాలంటరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వయోధికులకు నలుగురితో ముచ్చటించే అవకాశం కల్పించడానికి ప్రభుత్వం కేర్ సెంటర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పబ్బ శివానందం, గంటేడి రాజ్‌మోహన్, బుచ్చిరెడి , కములాకర్, లక్ష్మీనారాయణ, సైపొద్దీన్, బుచ్చిరెడ్డి, కములాకర్, వెంకటేశ్వర్‌రావు, సాజిద్, ఆయా మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళాశాలలోసమీకృత మార్కెట్ నిర్మాణం వద్దని రాస్తారోకో

*దేవరకొండ,23జూన్,ప్రభాతవార్త:*




పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల స్థలంలో సమీకృత వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టవద్దని ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యుఐ, యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి బస్టాండ్ వద్ద కోదాడ జడ్చర్ల రహదారిపై శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. నిర్మాణానికి జారీ చేసిన కలెక్టర్ ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే సులబ్ కాంప్లెక్స్ ,గ్రంధాలయ భవనం నిర్మించడంతో విద్యార్థులకు ఆటస్థలం లేక ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తుందని ,మార్కెట్ నిర్మిస్తే భవిష్యత్తులో కళాశాల మైదానం కనుమరుగవతుందని ఆంధోళన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ,బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు చదువును దూరం చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వారు ఆరోపించారు. వెంటనే మార్కెట్ నిర్మాణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వంగూరి వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేశ్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు నేనావత్ కుమార్ నాయక్, విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంటు విజయవంతం చేయాలి

*త్రిపురారం,23జూన్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో బుసిరెడ్డి ఫౌండేషన్ అరుణ్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 27నుండి నిర్వహించే ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను విజయవంతం చేయాలని ఆర్గనైజర్ అరుణ్ కోరారు. శుక్రవారం స్తానికంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించేందుకు బుసిరెడ్డి ఫౌండేషన్ సహకారంతో నిర్వహించే ఈ క్రీడల్లో ఔత్సా హితులైన క్రీడాకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలని, ఈ నెల 26లోగా స్థానిక సంత్ చికెన్ సెంటర్‌లో జట్లపేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

# కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

*కోరుట్ల, ప్రభాతవార్త*

పేదింటి ఆడపిల్ల పెళ్లి ఖర్చుల భారాన్ని తగ్గించి తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచి కుటుంబానికి అండగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ పథకం ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమె ్మల్యే క్యాంపు కారా ్యలయంలో కళ్యాణలక్ష్మీ పథకం కింద మంజూరైన రూ. 20లక్షల 2వేల 320ల చెక్కుల ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందని, కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలతో ఎంతో మందికి ఆర్థిక లబ్ది చేకూరిందన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, సీనియర్‌నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పుస్తకాలు అమ్ముతున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల్లో పుస్తకాలు విక్రయిస్తున్నారని, పుస్తకాలు విక్రయిస్తున్న స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో గౌతమ్ మాడల్ స్కూల్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ పాఠశాలల్లోనే పుస్తకాలు విక్రయిస్తుడడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయమై డీఈఓకు ఎన్నిసార్లు వినతి చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. డీఈఓ, ఎంఈఓలు కార్పోరేట్ ప్రైవేట్ పాఠశాలలకు అమ్ముడు పోయినట్లు వ్యవహరించడం సిగ్గుచేటని, ఇప్పటికైనా విద్యాధికారులు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, సంజీవ్, ప్రణయ్, అభి, వినయ్, పవన్, సూరజ్, సాయిప్రసాద్, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# "జనసంపర్క్ అభియాన్"లో భాజపా నేతలు

## కుల వృత్తుల అభివృద్ధికి 2300 కోట్లు అందించిన కేంద్రం

నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త

గత తొమ్మిది సంవత్సరాల పాలనలో దేశాన్ని ప్రపంచంలోనే అత్యున్నస్థానంలో నిలబెట్టిన ఘనత మన ప్రధాన మంత్రి నరేంద్రమోదీదేనని బూత్ అధ్యక్షుడు పాలకూర రమేశ్ మరియు భాజపా నాయకులు ప్రజలకు అవగాణ కల్పించారు. శుక్రవారం కేంద్రంలో భాజపా ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ నిర్వహించిన "జన సంపర్క్ అభియాన్" లో వారు ప్రజలకు కరపత్రాలను అందజేసి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో గొర్ల పంపిణీకి, చాపల పంపిణీకి అదే విధంగా ఇతర కులాల అభివృద్ధికి 2300 కోట్ల రూపాయలను అందించడంతో పాటు ఉజ్వల పథకంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లు, గత రెండు సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యం అందింస్తున్నారని, ఆర్థిక సంఘాల ద్వారా సిసి రోడ్లు, డ్రైనేజీలు, వధిలైట్లు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు లాంటి అనేక



కార్యక్రమాలకు నిధులను కేంద్ర ప్రభుత్వం అందించి సహకరించిందని వారు ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొరివి శంకర్, జిల్లా సీనియర్ జిటిజన్ సెల్ కన్వీనర్ పాల్వాయి భాస్కర్‌రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగాల వీరయ్య, మండల ప్రధాన కార్యదర్శి మునుకుంట్ల గణేష్, నియోజకవర్గ యువ మోర్చా కన్వనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఎస్పీలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖలో పదోన్నతుల జాతర కొనసాగుతుంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పలువురికి సీఐల నుండి డిఎస్పీలుగా పదోన్నతులు వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా 141 మంది సిఐలకు డిఎస్పీలుగా పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. డిఎస్పీలుగా ప్రమోషన్లు పొందిన వారికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ జీవితంలో పదోన్నతి అనేది మరింత బాధ్యతను పెంచుతుందన్నారు. మంత్రిని కలిసిన వారిలో సూర్యాపేట రూరల్ సీఐగా పనిచేస్తూ పదోన్నతి పొందిన సోమ్‌నారాయణ సింగ్, చివ్వెల సీఐగా పనిచేస్తూ పదోన్నతి పొందిన శివరాంరెడ్డి, సూర్యాపేట ఎస్‌బిఐ గా పనిచేస్తూ పదోన్నతి పొందిన తుల శ్రీనివాస్‌లు ఉన్నారు.

# తెలుగుదేశంపార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా మండవ ఎన్నిక

హుజూర్‌నగర్ జూన్ 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్‌గా మండవ వెంకటేశ్వర్లు గౌడ్‌ను నియమిస్తూ తెలంగాణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకు ముందు నియోజక వర్గ కోఆర్డినేటర్‌గా ఉన్న మండవను నియోజకవర్గ ఇంఛార్జ్‌గా నియమిస్తూ పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు. దీంతో మండవకు జోడు పదవులు అందడంతోపాటు హుజూర్‌నగర్ నియోజకవర్గానికి పార్లమెంట్ కమిటిలో సముచిత స్థానం లభించింది. పార్లమెంట్ అధికార ప్రతినిధిగా సోమగాని నరేంద్రగౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా పంట చినకోటిరెడ్డిలను నియమించారు. ఈ సందర్భంగా మండవ వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు, తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లుకు, పార్లమెంట్, రాష్ట్ర, నియోజ కవర్గ ముఖ్య స్థాయి నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పాఠశాల భవనాన్ని పరిశీలించిన మంత్రి

ప్రభాతవార్త, సూర్యాపేట

సూర్యాపేట పట్టణంలో నిర్మించిన గిరిజన గురుకుల పాఠశాల భవనాన్ని శుక్రవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పరిశీలించారు. రూ. 4.20 కోట్లతో మూడున్నర ఎకరాల్లో కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా నిర్మించిన భవనాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. త్వరలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో భవనాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఫెన్సింగ్ నిర్మాణం, డైనింగ్ హాల్‌ను మార్పు చేయాలని ఆదేశించారు. సకల సౌకర్యాలు, అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మించారు. సూర్యాపేట – ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఐలాపురం వద్ద నిర్మిస్తున్న మూడంతస్తుల భవనం చివ్వెంల మండలానికి ఓ ఐకాన్‌లా కనిపిస్తుందని మంత్రి పేర్కొన్నారు. భవన ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో భవనాన్ని ప్రారంభిస్తుండడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కెటిఆర్ సభ వాయిదా

తిరుమలగిరి 23 ప్రభాతవార్త



ఈ నెల 26న జరగనున్న కెటిఆర్ సభ వర్షాల కారణంగా వాయిదా పడినట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాతావరణ దృష్ట్యా 26న జరగనున్న కెటిఆర్ సభను 27న నిర్వహిస్తున్నట్లు ఈ విషయాన్ని నాయకులు, కార్యకర్తలు గమనించి 27న నిర్వహించే కెటిఆర్ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, కౌన్సిలర్లు సరిత, ప్రియలత, అనసూయ, నాయకులు భాస్కర్, బత్తుల శ్రీను, తిరుమని యాదగిరి, సత్యనారాయణ, రాములు, సందీప్‌నేత, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లింపుదారులు వడ్డీ మినహాయింపు పొందాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

పురపాలక సంఘానికి 2023-24 సంవత్సరానికి చెల్లించాల్సిన ఆస్తి పన్నులపై వడ్డీ లేకుండా చెల్లించడానికి ఈ నెలాఖరు లోగా గడువు ఉన్నట్లు మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి తెలిపారు. పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జూలై 1 నుండి బకాయి పన్నుపై నూటికి రూ. 2ల చొప్పున వడ్డీ విధించనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ వారికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను, నల్లా పన్ను, ఖాళీ స్థలాల పన్నులను ఈ నెల 30లోగా చెల్లించి పన్నుపై వడ్డీ మినహాయింపు పొందాలన్నారు.

# భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

తిరుమలగిరి 23 ప్రభాతవార్త

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు బైరబోయిన రామరాజు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించడంతో ఆ కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకే పల్లి రఘునందన్‌రెడ్డి, తుంగతుర్తి బిఆర్ఎస్ కెవి నియోజకవర్గ బాధ్యులు గౌడ్‌వర్ల సత్యనారాయణగౌడ్, బిఆర్ఎస్ నాయకులు మహేశ్వరం సందీప్ నేత శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన కార్మిక సాధారణ మరణం కింద వచ్చే భీమా ఒక లక్ష 30 వేల రూపాయలను ఆ కుటుంబానికి అతి త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేస్తామని హామీ ఇచ్చారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నార్కట్‌పల్లి, జూన్ 23 ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. కాంగ్రెస్ సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క సారథ్యంలో జరుగుతున్న పీపుల్స్ మార్చ్ 100వ రోజు 110 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఉప్పలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న పాదయాత్రలో పాల్గొని చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి శేష వస్త్రాలు మరియు ప్రసాదం కంకణాలను ఆయనకు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ నాయకులు చెర్వుగట్టు మాజి సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వారాల రమేశ్, పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు గాదరి శంకర్, కూకుట్ల శ్రీకాంత్, కట్ట సాయి కిరణ్, కొండ్రా నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

తిరుమలగిరి 23 ప్రభాతవార్త




జన సంఘ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని తిరుమలగిరి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు మూల వెంకటరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆశయాలను సాధించాలని ఆయన స్ఫూర్తితో ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడబోయిన యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొండ సోమయ్య, మున్సిపాల్టీ ఉపాధ్యక్షులు తీపిరెడ్డి సోమిరెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## ట్రైనీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి

కొండమల్లేపల్లి, జూన్ 23 ప్రభాతవార్త



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సదరు వ్యక్తులు ఎంతటి వారైన సరే కఠినచర్యలు ట్రైనీ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సందర్శించి మండలంలో శాంతిభద్రతల విషయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, దొంగతనాలు, నేరాల కట్టడిలో అనుసరిస్తున్న విధాలు తదితర అంశాల గురించి స్థానిక ఎస్ఐ వీరబాబుతో వివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల దేవరకొండ రోడ్డులో ఓ ఇంట్లో జరిగిన చోరీ విషయమై నేరుగా ఆఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతల భంగం కలిగించే విషయంలో ఎంతటి వారైనా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సూచించారు. కొండమల్లేపల్లి నాలుగురోడ్ల కూడలి అయినందున ట్రాఫిక్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఐడి పార్టీ హేమనాయక్, పిసి భాస్కర్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి





చింతపల్లి,23జూన్ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోఒక నియంతృత్వ అవినీతి పాలన కొనసాగుతోందని ,మోదిచేసిన అభివృద్ధి సంక్షమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియకుండా మభ్యపెట్టి,వారు లబ్ధిపొందకుండా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేసే ప్రయత్నం చేస్తుందని బిజెపి ఓబిసి ఆల్ఇండియా జనరల్ సెక్రటరీ నిఖిల్ ఆనంద్ అన్నారు. పార్లమెంట్ ప్రవాస యోజనలో భాగంగా శుక్రవారం బిజెపి చింతపల్లి మండ అధ్యక్షులు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డోరుటూ డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిఖిల్ ఆనంద్ హాజరయ్యారు.ముందుగా చింతపల్లి శ్రీసాయి సన్నిధి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్యామప్రసాద్ బలిదాన దివాస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోది 9సంవత్సరాల సుపరిపాలనలో పేదలందరికోసం పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 80కోట్లమందికి పైగా ఉచిత రేషన్ అందించిన ప్రభుత్వంమోది ప్రభుత్వమన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధి ద్వారా 11కోట్లకు పైగా రైతులకు ఏడాదికి 6వేల చొప్పున అందిస్తుందని గుర్తు చేశారు. ఉజ్వల యోజన యోజనలో 9.6కోట్ల పేద మహిళలకు కట్టెల పొయ్యినుండి మోడి ప్రభుత్వ విముక్తి కలిగించిందని తెలిపారు దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఇప్పటివరకు 5కోట్ల మందికి పైగా లబ్ధిపొందారని అన్నారు.దేశవ్యాప్తంగా 200 ఇరవై కోట్లకు పైగా కోవిడ్ వ్యాక్సిన్ డోసులు ఇచ్చిన ఘనత మోది ప్రభుత్వానిదని తెలిపారు. మోది ప్రభుత్వంలోఈ 9ఏండ్ల పాలనలో అంత్యోదయస్ఫూర్తి రైతులకు పెద్ద పీటఅని,నారీనారాయణ మహిళా సాధికారత అందరికీ ఆరోగ్య కర మైన జీవితం మద్యతరగతికి సులభతర జీవితం తదితర అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల సంక్షేమ కోసం పాటుపడుతూ భారతదేశంలో ముందుకు సాగుతుందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఒక నియంతృత్వ అవినీతి పాలన కొనసాగుతుందని, మోడి చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియకుండా మభ్యపెట్టి వారు లబ్ధి పొందకుండా తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేసే ప్రయత్నంచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, లాలు నాయక్, కళ్యాణ్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి వినోద్ రాథోడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, ఓబిసి మోర్చా అసెంబ్లీ కన్వీనర్ చిలకరాజు , బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్,మోర వెంకటరమణ, రాపరినత సతీష్, కొప్పుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగం మరువలేనిది - ఎంపిపి

నార్కట్‌పల్లి, జూన్ 22 ప్రభాతవార్త



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వేలాదిమంది త్యాగధనుల త్యాగం మరువలేనిదని నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అయరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.అంతకుముందు రాష్ట్ర సాధనకు అమరులైన అమరవీరులకు జోహర్లు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధన తర్వాత దేశంలోనే తెలంగాణ అభివృద్ధి పధంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి ఏదో ఒక విధంగా ఉపయోగపడేలా రూపొందించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కేసీఆర్‌కు ఆయనే సాటి అని కొనియాడారు.మునుగోడు చౌరస్తా సెంట్రల్ వద్ద అమరవీరుల స్థూపం ఏర్పాటు చేయాలని అదే విధంగా మసీదు ముంగలో ఉన్న ఖాళీ స్థలాన్ని గ్రామకంఠం పరిధిలోకి తీసుకోవాలని తీర్మానం చేశారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, నాయబ్ తహశిల్దార్ మురళి మోహన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదే మృతి

నూతనకల్ 23 ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో గేదే మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో చోటు చేసుకుంది. రైతు జటంగి వెంకన్న తన వ్యవసాయ పొలంలో రోజువారీగా మేపుతుండగా గేదే ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి మేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. సుమారు రూ.50,000 విలువ చేసే గేదే మృతి చెందడంతో రైతు బోరున విలపించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# చేనేత కార్మికులకు అవగాహనా సదస్సు





చండూరు/గట్టుప్పల్,23జూన్,ప్రభాతవార్త: గట్టుప్పల్ మండల కేంద్రంలోని కామన్ ఫెసిలిటి సెంటర్‌నందు చేనేత కార్మికుల అవగాహన సదస్సు చేనేత జౌళిశాఖ నల్లగొండవారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న చేనేత నాయకులు, గట్టుప్పల్ మండల సాధకుడు ఇడం కైలాసం మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినతరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపారని, అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని వివిధ రకాల పథకాలను ప్రజలకు అందిస్తున్నారని ,అందులో భాగంగా నేతన్నలకు ఆర్‌డి పథకాన్ని,నూలు సబ్సిడీ పథకాన్ని,చేనేత భీమా, చేనేత క్లస్టర్‌లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు.పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు.అందులోభాగంగానే కార్మికులతో ప్రత్యక్షంగా తెలియజేయడానికి ఈ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు.అదేవిదంగా కార్మికులు తమ సమస్యలు ఉంటే తెలపాలని ప్రభుత్వం అందుకు సానుకూలంగా స్పందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. మంత్రి కెటిఆర్ చేనేత అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని, అందుకే చేనేతల నిలయమైన మన గ్రామాన్ని దతత్త తీసుకుని ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చేనేత జైళి శాఖ ఏడిలు పద్మ, ద్వారక,డివో రంజిత్, ఏడిఓలు గోపాల్, ధనలక్ష్మి, సంఘం అధ్యక్షుడు బావాండ్ల ఆంజనేయులు, ధనుంజయ్, మాజి సర్పంచ్ జగన్నాథం, వార్డు సభ్యులు అంజయ్య, నామని బుచ్చయ్య, నరేందర్, శంకరయ్య, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ సభను విజయవంతం చేయాలి

నాగారం 23 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో ఈ నెల 27న జరిగే కెటిఆర్ ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగారం మండలం నుండి 5000 మందిని తరలించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కేశగాని అంజయ్య, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు రమేష్, మండల ఉపాధ్యక్షులు బాలమల్లు, కూరం వెంకన్న, ముకుందరెడ్డి, ఈదుల కిరణ్, అంజి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నరసింహరెడ్డి, సర్పంచ్‌లు నాగుల్ మీరా, సుధాకర్, నాయకులు సోమయ్య, సైదులు, ప్రశాంత్, సత్తిరెడ్డి, రాములు, మురళి, సైదులు, మహేందర్, మల్లేష్, ప్రేమయ్య, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సొంతగూటికి చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు



తిరుమలగిరి సాగర్, జూన్ 22, ప్రభాతవార్త: తిరుమలగిరి సాగర్ మండలంలోని బట్టువెంకన్నబావితండా గ్రామ పంచాయతీలో గత మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తిరిగి సొంతగూటికి చేరారని గ్రామ సర్పంచ్ దేవుడునాయక్ తెలిపారు. శుక్రవారం వీరికి మళ్లీ పార్టీ కండువలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 30 ఏళ్లుగా నియోజకవర్గాన్ని పరిపాలించిన మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో బోగస్ బిల్లులు పెట్టుకొని తండాల్లో ప్రభుత్వ సొమ్మును పేదలకు అందకుండా కాంగ్రెస్ నాయకులు దండుకున్నారని, మళ్లీ ఇప్పుడు నాలుగున్నర సంవత్సరాల తరువాత మళ్లీ తండాలు గుర్తొచ్చి పచ్చనితండాల్లోకి వచ్చి అమాయక గిరిజనుల మధ్య చిచ్చు పెడుతన్నారన్నారు. కృష్ణపట్టె ప్రాంతం చిరకాల కోరిక నెల్లికల్ లిఫ్ట్ పథకాన్ని కేసీఆర్ కట్టిస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు ఈ ఘనత మాదేనని దొంగ మాటలు చెబుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జటావత్ విరిజ, జటావత్ భాషా, జటావత్ రంగా, జటావత్ వస్త్రాం, అంగోతు బధ్యా, జటావత్ బాలు, కొర్ర బానియా, జటావత్ బికు 2, బాలు, అమర్‌సింగ్, వెంకటరావు, హునా, సంగయ్య, విక్కన్, లాల్‌సింగ్, మోతీలాల్ తదితరులు ఉన్నారు.

## సల్కునూరు ప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన



వేములపల్లి జూన్ 23 ప్రభాతవార్త

అందుబాటులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని సల్కునూరు గ్రామపంచాయితీ సర్పంచ్ అంకెపాకరాజు, ఎంపిటిసి గడ్డం రామలమ్మవెంకన్నయాదవ్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల ం సల్కునూరు గ్రామంలోరూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేయనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి అసిస్టెంట్ ఇంజనీరింగ్‌విల్లంచర్ల ఆదినారాయణ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అంకెపాక జనార్ధన్‌లతోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దీక్షకు సంఘీభావం

దేవరకొండ,23జూన్,(ప్రభాతవార్త):



దేవరకొండ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టవద్దని డిమాండ్ చేస్తూ కళాశాల వద్ద ఎబివిపి ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారానికి 4వ రోజుకు చేరుకుంది.ఈ దీక్షకు ఒబిసి జాతీయ ప్రధాన కార్యదర్శి నిఖిల్ ఆనంద్ , బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహా, నియోజకవర్గం బిజెపి నాయకులు కేతావత్ లాలు నాయక్, కళ్యాణ్ నాయక్ ,ఎబివిపి రాష్ట్ర సోషల్‌మీడియా ఇన్చార్జ్ జగత్ కృష్ణతో పాటు పలువురు బిజెపి నాయకులుపాల్గొని సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో విద్యార్థులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ,విద్యకు దూరం చేయాలని కుట్ర పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లమల గోపిచంద్, అంకురి శ్రావ్య, మానస, నాగలక్ష్మి, రుక్మిణి, రాకేష్, ప్రభు,ఈశ్వర్, నాయినాథ్, గోపి,అరవిందు, హేమసుందర్, ఆకాష్,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్‌గా వస్కుల కృష్ణయ్య

దేవరకొండ,23జూన్,(ప్రభాతవార్త):



నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని దేవరకొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్‌గా వస్కుల కృష్ణయ్యను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక ఉత్తర్వులు జారి చేశారు. శుక్రవారం కృష్ణయ్య ఒక విషయం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో టిడిపి బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తానని,పార్టీకి పూర్వవైభవం తీసుకువస్తానని అన్నారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతలను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ నిబంధనలను పాటిస్తూ పార్టీకోసం శక్తి వంచనలేకుండా గ్రామ స్థాయినుండి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జాతీయ అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ,టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర, జిల్లా , నియోజకవర్గ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్‌షాక్‌తో పాడి గేదె మృతి

వేములపల్లి, జూన్ 23 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై పాడిగేదె మృతిచెందిన సంఘటన వేములపల్లి మండలంలో చోటు చేసుకుంది. మొల్కపట్నం గ్రామానికి చెందిన వంగాల జయమ్మశ్రీనివాసరెడ్డిలకు చెందిన పాడి గేదె గురువారం వీచిన గాలి దుమారానికి కరెంటు తీగలు తెగి గేదె మీద పడటంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. దీని వల్ల రూ.50వేల ఆస్తినష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు. విద్యుత్ అధికారులు బాధిత కుటుంబానికినష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి కోరారు.

## గుట్టుప్పల్ ఆర్ఐని సస్పెండ్ చేయాలి

చండూరు/గట్టుప్పల్,23జూన్,(ప్రభాతవార్త):



గట్టుప్పల్ ఎమ్మార్వో ఆఫీస్‌లో ఆర్ఐగా పనిచేస్తున్న సురేష్‌కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని బొట్టు శివకుమార్ (సిపిఎం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు , విద్యార్థులు ఏదైనా పనిఉండి ఆఫీస్‌కు వెళితే డబ్బులు ఇస్తేనే పని చేస్తానని ,లేకుంటే చేయనని అంటూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని శివకుమార్ అన్నారు.ఆఫీస్ పనివేళలు పాటించని,విద్యార్థులను,రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఆర్ఐని సస్పెండ్ చేయాలని,లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## సమీకృత మార్కెట్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వినతి

దేవరకొండ,23జూన్,(ప్రభాతవార్త):



పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని డిఐఈవో కార్యాలయంలో సూపరింటెండెంట్ జ్యోతికి వినతి పత్రం అంజేశారు.ఈ సందర్భంగా కళాశాలలో మార్కెట్ నిర్మాణం జరిగితే భావితరాల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. వినతి పత్రం అందజేసినవారిలోఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ, జమీర్ ఉన్నారు.

## ఘనంగా డా.శ్యాం పసాద్ ముఖర్జి వర్ధంతి

నకిరేకల్, జూన్ 23 ప్రభాతవార్త :



అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భారతమాత ముద్దు బిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జి అని బిజెపి పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ అన్నారు. నకిరేకల్‌లో డా.శ్యాం ప్రసాద్ ముఖర్జి వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించి బూత్ స్థాయిలో మొక్కలు నాటారు. అనంతరం బిజెపి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ పేరుతో ఇంటింటికి ప్రచారాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మైల శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు వనం వేణు, బిజెవైఎం పట్టణ అధ్యక్షులు గట్టు శ్రీకాంత్, తిరందాస్ ప్రకాశ్, వంగూరి జానయ్య, చిట్టిప్రోలు శివలింగం, రవి చందర్, కొలను యాదగిరి, తండు సైదులు, ఆదినారాయణ, వెంకటేష్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా వీసం సుందర్

మర్రిగూడ, జూన్ 23 ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వీసం సుందర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ శుక్రవారం నియామక ఉత్తర్వులను అందజేసినట్లు సుందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధి, బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షునిగా గంట కృష్ణయ్య

వేములపల్లి, జూన్ 23 ప్రభాతవార్త



వేములపల్లి మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గంట కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వైఫల్యాలను గడపగడపకు తీసుకొని వెళ్లి లక్ష్మీదేవిగూడెంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ గౌరవ అధ్యక్షులుగా ఎలికట్టె భరత్, ప్రధాన కార్యదర్శిగా పేరపాక సతీష్, సలహాదారులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట వెంకన్న, సబ్బు లింగారెడ్డి, మల్లెబోయిన పుల్లయ్య, గాదె రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా పల్ల శేఖర్; చెన్నబోయిన చిన్నవెంకటయ్య, మెరుగుదాసు, సోషల్‌మీడియా కన్వీనర్‌గా ముదిరెడ్డి వనాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ముత్యాల సతీష్, ఉపాధ్యక్షులుగా రాజీవ్, మల్లెబోయిన కిషోర్, గడ్డమీది శేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఇటమల్లా సందీప్; కార్యదర్శి సింగం వీరబాబు, పేరపాక భాస్కర్, ముత్యాల సాయిలు ఎన్నికయ్యారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

*నల్లగొండ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రజలంతా పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె.వి రమణాచారి పేర్కొన్నారు. శుక్రవారం హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా ఆయన మున్సిపల్ సిబ్బందితో కలిసి 5వ వార్డులో మున్సిపల్ నర్సరీలో గల మొక్కలకు నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతి శుక్రవారం తమ ఇంటి పరిసరాల్లోని మొక్కలకు పాదులు తీసి నీటిని పోసి సంరక్షించాలన్నారు. అదే విధంగా కుండలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకుని ఫ్రైడే డ్రైడేగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గణేష్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి ఇంటింటి ప్రచారం

*నల్లగొండ టౌన్, జూన్ 23 ప్రభాతవార్త*



ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా మే 30 నుండి జూన్ 30 వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం శక్తి కేంద్ర ఇంచార్జి, పట్టణ ఉపాధ్యక్షుడు మంగలిపల్లి కిషన్ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మొక్కలు నాటారు. ఇంటింటికి వెళ్లి ప్రధాని మోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను కరపత్రాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ప్రదీప్‌కుమార్, బిజెపి నాయకులు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి పోతేపాక సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దాసోజు యాదగిరిచారి, పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వరరావు, బాకి నరసింహ, విజయేందర్‌రెడ్డి, రావిరాల కాశమ్మ, నీరజ, భవాని, పల్‌రెడ్డి నరేందర్‌రెడ్డి, భిక్షం, శాంతిస్వరూప్ పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత

*నూతనకల్ 23 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన నామాల అంజి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న అంజి కుటుంబాన్ని పరామర్శించి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మెన్ నాగరి గారి ప్రీతం పది వేల రూపాయల ఆర్థికసాయాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ద్వారా హైదరాబాదులో వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, జిల్లా నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, కట్ల మల్లారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, బండపల్లి సాగర్, కేశవచారి, మొగుళ్ల వెంకన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకే టికెట్ కేటాయించాలి : మందుల సామేలు

*నాగారం 23 ప్రభాతవార్త*

తుంగతుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శాసన సభ టికెట్‌ను స్థానికులకే కేటాయించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేలు అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించి నిర్మాణం పూర్తవడం కోసం కావాల్సిన నిధులను అందజేస్తానని అన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు స్థానికేతరుల పరిపాలనలో నియోజకవర్గ ప్రజలు విసుగు చెందారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా స్థానిక నాయకులకు కేటాయించాలని దానితో పాటు ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష మేరకు సిఎం కెసిఆర్ ఆశీర్వదించి టికెట్ ఇస్తే గెలిచి తుంగతుర్తి నియోజకవర్గ సీటు బహుమానంగా అందజేస్తామని అన్నారు. ఒకే కులానికి చెందిన రెండు వర్గాల మధ్య తగాదాలు పెట్టించి గొడవలకు కారణమైన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను



నియోజకవర్గ ప్రజలు పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అధిష్టానం ఆలోచించి నిర్ణయం తీసుకోకపోతే తుంగతుర్తి నియోజకవర్గం సీటును కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పేరాల యాదగిరి, బోడ పరుశరాములు, వంగూరి అవిలమల్లు, వంగూరి కుమార్, వంగూరి సుధాకర్, లక్ష్మణ్, రాజు, ఉపేందర్, కళ్యాణ్, గణేష్, దిలీప్, పాపయ్య, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,23జూన్ ప్రభాతవార్త:*



మండలంలోని కొణతాలపల్లి గ్రామానికి చెందిన ఫేక్ అబూమియా ప్రమాదవశాత్తు మరణించడంతో నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి శుక్రవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరావ ర్శించారు.ఆయన వెంట సర్పంచులు జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, జొన్నలగడ్డ రమేష్‌రెడ్డిఉప సర్పంచ్ రవీందర్‌రెడ్డి , నర్సింగ్ నాగయ్య, వెంకట్‌రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## పోతుల మల్లయ్యకు నివాళులర్పించిన దైద

*నకిరేకల్, జూన్ 23 ప్రభాతవార్త :*



నకిరేకల్ మున్సిపాలిటిలోని 17వ వార్డు తాటికల్‌రోడ్డుకు చెందిన పోతుల లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఆయన దశదిన కర్మలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పాల్గొని నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఆయన వెంట పోతుల రామచంద్రయ్య, లక్ష్మయ్య, వంటెపాక అంబేద్కర్, పాస్టర్ పీటర్, సంతోష్, చాణిక్య, శేఖర్, సతీష్, నరేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనుల అభివృద్ధి

*త్రిపురారం,23జూన్ ప్రభాతవార్త:*

గిరిజన రిజర్వేషన్‌తోపాటు అటవీ హక్కుల కల్పన ,తండాలలో మౌలిక వసతుల కల్పన తదితర గిరిజన అభివృద్ధి , సంక్షేమ పథకాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ప్రతి తండాకు అండ, కాంగ్రెస్ జెండా అనే నినాదంతో చేపట్టిన గిరిజన చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని బడాయిగడ్డ, డొంక తండా, హార్జతండా, సీత్యాతం డా,లోక్యతండా రాజేంద్ర నగర్ తదితర తండాలలో నిర్వపి ంచిన త ండాలలో నిర్వహించిన చైతన్య(పాద )యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజలను అన్నిరకాలుగా మోసం చేసిందని , ముఖ్యంగా గిరిజన రిజర్వేషన్‌ల పెంపు విషయంలో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని పాటించక పోవడంతో విద్యా ఉద్యోగ రంగాలలో వారికి తీరని అన్యాయం జరి గుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో స్థానిక శాసన సభ్యులు గా,మంత్రిగా సుదీర్ఘకాలం పని చేసిన జానారెడినడ చేసిన అభివృద్ధి తప్ప 9ఏండ్ల కాలంలో ఈప్రాంతానికి వారు చేసింది ఏమీ లేదని అన్నారు మీ అందరి అండ అశిస్సులతో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తే జానారెడ్డి తనయుడిగా, బీ బిడ్డగా మీకు అన్ని విధాల అండగా ఉంటూ ఎన్నో ప్రజా రంజక పథకాలు మఖ్యంగా గిరిజన అభివృద్ధికొరకు పాటుపడుతుందన్నారు. అంతకు ముందు వివిద దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్రలో అన్ని



వరనఆగల ప్రజలు,పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో వచ్చి స్వాగతం పలికారు. గిరిజన మహిళలు హామారా జానారెడ్డి కుండాఆచ్‌రే అంటూ సాంప్రదాయ నృత్యాలు, ఆటపాటలతో .కోలాటాలతో హారతులు పట్టి తమ అభిమానాన్ని చాటారు. ప్రతి తండాలో పార్టీ జెండాను ఆవిష్కరించడంవతో తండాలన్నీ మువ్వన్నెల జెండాలతో జనసంద్రాన్ని తలపించాయి. వివిద తండాలలో పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ,వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి,పగిడి రామలింగయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, జెడ్పీటిసిలు ధనావత్ భారతి, నందికొండ రామేశ్వరి ,ఎంపిపి అనుముల పాండమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్‌బాస్కర్ నాయక్, చంద్రశేఖర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, అంకతి సత్యం ,యూత్ కాంగ్రెస్,ఎన్‌యుఎస్ఐ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్,హారీఫ్,పార్టీ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రమావత్,శంకర్‌నాయక్, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆలంపల్లి జానయ్య, మట్టారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉషానాయక్ ,సైదానాయక్,లాలా నాయక్,పార్టీ మండలఅనుబంధ సంఘాల బాధ్యుల పిబి రవి, పద్మ, వెంకట్రాంనాయక్,సర్పంచులు మంగా కిషన్ నాయక్, అవిరెండ్ల వీరయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్

*కనగల్, జూన్ 23 ప్రభాతవార్త*



మండలంలోని శేరిలింగోటం వాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. గోగు లి ంగయ్య శేరిలింగోటం వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఘనంగా డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దినోత్సవాన్ని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనం తరం రమాదేవి మాట్లా డుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భాతర ఉమ్మడి ప్రభుత్వంలో కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం జరిగిందని అన్నారు. ఆనాడు దేశ విభజ నను వ్యతిరేకించిన వ్యక్తిగా శ్యామ్ ప్రసాద్ మత ప్రాతిప దికన దేశాన్ని ముక్కలు చేయడం గాంధీ, నెహ్రూలను వ్యతిరేకిస్తూ ఉమ్మడి ప్రభుత్వం నఉంచి మంత్రిపదవికి రాజీనామా చేసి బయటకు వచ్చిన జన సంఘ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానమంత్రులు రెండు జెండాలు, రెండు విధానాలు ఏ విధంగా సాధ్యం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించి ఏక్ దేశ్ మే దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా నహీ చలేగా అని ప్రజా ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.



జమ్మూ కాశ్మీర్ భారత్‌లో అంతర్గాభాగమమేనని, జమ్మూ కాశ్మీర్‌కి వెళ్తే అక్రమంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని అరెస్ట్‌చేసి జైల్లో వేసి కొద్దిరోజుల్లోనే చంపివేయడం జరిగిందన్నారు. ఈ హత్యకు ప్రధాన కారణంను ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోయిందని పేర్కొన్నారు. ఆ రోజును బలిదాన్ దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి మెడిసెమ్మ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి శ్రావణ్‌రెడ్డి, దళితమోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, సీనియర్ నాయకులు న్యాయవాది వినోద్ కుమార్, నాయకులు ప్రేమ్ కుమార్, వెంకటపతి, సురేష్, తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఒలంపిక్ డే రన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో శుక్రవారం రోజు ఒలంపిక్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, విద్యాధికారి రవీంధర్‌రెడ్డి, జిల్లా ఒలంపిక్ బాధ్యులు శ్రీధర్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అన్నిరంగాలలో ఉత్సాహంతో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు పాకాల రాంచందర్, కెటా అధ్యక్షులు బుక్కె రమేష్, కార్యదర్శి భోజన్న, సెక్రటరీ రమణరావు, అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి శాముల్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి అన్నపూర్ణ, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రైవేటు పాఠశాల రవి హైస్కూల్, శాంతినికేతన్ హైస్కూల్ విద్యార్థులు, లక్కీ క్రికెట్ అకాడమి విద్యార్థులు భూమన్న, రామారావు, జమున సంగీత, వెన్నెల, అంబాజీ, ఎం.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, దేవేంధర్, సుందర్‌సింగ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకం రాష్ట్రంలో ఉన్న ప్రతి దళితునికి ఇవ్వాలి

**నూతనకల్ 23 ప్రభాతవార్త**

దళిత బంధు పథకం రాష్ట్రంలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మెన్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాష్ట్రంలో ఉన్న ప్రతి దళితున్ని ఎన్నికల ముందు మోసం చేస్తున్నారని అన్నారు. దళితులతో పాటు అన్ని కులాల వారిని అన్ని మతాల వారిని మోసం చేస్తున్నాడని రాష్ట్రంలో 17 లక్షల మంది దళిత కుటుంబాలు ఉంటే కేవలం పది వేల కుటుంబాలకు కూడా దళితులకు దళిత బంధు ఇవ్వలేదని అన్నారు. అమరుల త్యాగంతో ఏర్పడిన రాష్ట్రంలో అమరుల కుటుంబాలకు ఉద్యమకారుల కుటుంబాలను కెసిఆర్ మోసం చేశాడని అన్నారు. రాష్ట్రంలో సుమారు 1300 మంది పైగా విద్యార్థులు అమరులైతే కేవలం 560 మందికి



మాత్రమే గుర్తించి మిగతా వారిని పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఉద్యమకారులు మేధావులు ఏకమై కెసిఆర్‌ను గద్దె దింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తీగల గిరిధర్‌రెడ్డి, కృష్ణమూర్తి, రమేష్, సూరయ్య, మహేష్, నవీన్, మధుసుదన్, వీరబాబు పాల్గొన్నారు.

# రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోడ్ రాకముందే బీసీలకు రుణాలు అందించాలి

## - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

ఎన్నికల కోడ్ రాకముందే బీసీ రుణాల కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ బీసీ రుణాలు అందిం చాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీసీలో ఉన్న ఇతర కులాలవారికి కూడా బీసీ రుణాలు అందించాలని వారు ఇప్పటికే ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆగ్రహంతో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వానికి ఒక్క ఓటు కూడా వెయ్యరని అన్నారు. మరోవైపు ప్రతీనెల 15వ తేదిన నియోజకవర్గంకు 50 మందికి మాత్రమే బీసీ రుణాలు ఇస్తే పెట్టుకున్న 100 శాతంలో 5 శాతం మందికి మాత్రమే బీసీ రుణాలు వస్తాయని, కావున ప్రతీనెల 15వ తేదిన నియోజకవర్గంకు 2000 మందికి బీసీ రుణాలు అందిస్తేనే అందరికి బీసీ రుణాలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఒకవేళ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల(కోడ్) నియమావళి వస్తే మళ్లీ 2018 పరిస్థితి ముందుకు వస్తుందని అన్నారు.



# రేణిగుంట-బేగంపేట హై లెవెల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలో రేణిగుంట-బేగంపేట గ్రామాల మధ్య రూ.9కోట్ల50లక్షల వ్యయం గల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణమునకు శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల సర్పంచ్‌లు బూరుగు భాగ్యమ్మ నర్సిరెడ్డి, పంబ కరుణాకర్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూర్తి వెంకట్‌రామ్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, ఇతర ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం వారి పల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.

# రేనికుంటలో పద్మశాలి సంఘ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని రేణిగుంట గ్రామంలో పద్మశాలి సంఘ భవనాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి గోపాలన, స్థానిక సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూడి వెంకట్ రామ్‌రెడ్డి, అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో మూగజీవాలు మృతి

**ముధోల్, ప్రభాతవార్త :**

ముధోల్ మండల కేంద్రంలోని భట్టి గల్లీలో శుక్రవారం విద్యుద్ఘాతంతో మూగజీవాలు మృతిచెందాయి. మురుగు కాలువకు సమీపంలో ఉన్న స్థంభానికి విద్యుత్ సరఫరా కావడంతో నాలుగు పందులు అక్కడికక్కడే వరుసగా మృతిచెందాయి. ప్రతీరోజు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అదేవిధంగా విద్యార్థులు సైతం పాఠశాలకు వెళ్తుంటారు. స్థంభానికి సమీపంలోనే మూగ జీవాలు మృతిచెందిన విషయం స్థానికులు గమనించడంతో సమీపంలోనే ఆడుకునే చిన్నారులకు ప్రాణాపాయం తప్పింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో స్థంభాలకు అక్కడక్కడ విద్యుత్ సరఫరా అవుతూ ప్రమాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.

# పీపుల్స్ ఫర్ ఇండియా ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం

**రాజాపేట ప్రభాతవార్త:**

పీపుల్స్ ఫర్ ఇండియా సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలన్నింటిని ఎక్కువగా నిర్వహించినందుకు గాను, పాఠశాలకు సుమారు రూ.15వేలు విలువచేసే సౌండ్ సిస్టంను రాజాపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాలకు శుక్రవారం బహుమతిగా ప్రధానం చేశారు. పీపుల్స్ ఫర్ ఇండియా ఉపాధ్యక్షులు అరవింద్ చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్‌రెడ్డికి బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ కృష్ణ, పిఎఫ్ఐ పాఠశాల ఇంచార్జ్ బింగి భాస్కర్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, అరుణ కుమారి, కీసరి రమేష్, శ్రీనివాసచారి, నవమి నీరద, నాగలక్ష్మి, బాల భవాని, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, సంపత్ కుమార్ పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో బహుజన్ సమాజ్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

## -- బిఎస్‌పి చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్

ఎలిగేడు, ప్రభాత వార్త:

2024 సార్వత్రిక ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని బిఎస్‌పి చీఫ్ కో ఆర్డినేటర్ మంద ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జూలపల్లి మండల కేంద్రంలోని ఏవన్ ఫంక్షన్ హాల్‌లో పెద్దపల్లి నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాల బూత్ కమిటి మీటింగ్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై మంద ప్రభాకర్ మాట్లాడుతూ.... తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే పార్టీ ఒక్క బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఓట్లు మాది సీట్లు మీవా అనే కాన్సీ రామ్ నినాదంతో బహుజనులను చైతన్యవంతం చేసి గడీల పాలనకు చరమగీతం పాడేందుకు బిసి, ఎస్‌సి, ఎస్‌టి అండ్ మైనార్టీలు రాజకీయ చైతన్యం కావాల్సి న అవసరం ఉందన్నారు. అగ్రవర్ణ పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మి బహుజనులు మరోసారి మోసపోవద్దని సూచించారు. పెద్దపల్లి నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీకి అడ్డా అని బిసి,ఎస్‌సి, ఎస్‌టి అండ్ మైనార్టీల ను ఏకం చేసి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. అభ్యర్థుల గెలుపుకు బూత్ కమిటీల పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర జనరల్ సెక్రటరీ దార్ల శివరాజ్, రాష్ట్ర కార్యదర్శి అధికార ప్రతినిధి జక్కని సంజయ్ కుమార్, కార్యదర్శి దాసరి హనుమయ్య, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, పెద్దపల్లి నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జీ దాసరి ఉష, ఉపాధ్యక్షుడు వెంకటేష్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ నక్క తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్పల్లి బాబు, అసెంబ్లీ నియోజకవర్గ ప్రెసిడెంట్ బొంకూరి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, కోశాధికారి ఎండి. రియాజ్, జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, ఎలిగేడు మండల అధ్యక్షులు మారం సతీష్ యాదవ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిన్ రంజీత్, మహిళా కన్వీనర్లు, బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటి సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.



# మా నాయకులపై ఈటల అనుచిత వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లో తిరుగానివ్వం

వీణవంక, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్, విప్ పాడి కౌశిక్ రెడ్డి ల పై ఎమ్మెల్యే ఈటల గురువారం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లో తిరుగానివ్వమని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డిలు హెచ్చరించారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... ఈటల మా ముఖ్యమంత్రి, విప్ ల పై పనిగా తిరుగుతూ తప్పుడు ప్రకటనలు చేయడం మానుకోవాలని, రేపు జరగబోయే ఎన్నికల్లో విప్ గెలిచే అవకాశాలు కల్పిస్తున్న నందున భయపడి ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. గెలిచి 2 సంవత్సరాలు గడిచిన ఒక్క పైసా కేంద్రం నుండి తీసుకురాలేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజా సంక్షేమం కోసం పాటుపడే సిఎం, విప్ లపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సర్పంచులు రమేష్, కోమల్ రెడ్డి, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఆప్కో డైరెక్టర్ సత్యనారాయణ, ఉప సర్పంచ్ భానుచందర్, విండో డైరెక్టర్లు మధుసూదన్



రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్, బిఆర్ఎస్ నేతలు భూమయ్య, కొండాల్ రెడ్డి, రెడ్డిరాజుల రవి, చరణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల వేధింపులకు

కోనరావుపేట,ప్రభాతవార్త

అనుమతులు లేకుండా బోరు బావి నిర్మాణం చేపట్టారని రెవెన్యూ అధికారులు ఓ యువ రైతును వేధింపులకు గురి చేయగా, ఆ వేధింపులు తాళలేక యువ రైతు ఆత్మహత్య యత్నం చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో చోటు చేసుకుంది. బాధితుడు,స్థానికుల కథనం ప్రకారం.. గుర్రం నవీన్ అనే యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. తన తండ్రి పేరిటి ఉన్న సర్వే నెంబర్ 581 బిలో గల భూమిలో బోరు బావు వేశాడు. కాగా గతంలో పది బోర్ల వరకు వేసిన,చుక్క నీరు రాకపోవడంతో ఈ బోరు బావిలో నీళ్లు రావడంతో, నిబంధనలకు విరుద్ధంగా బోరు బావి వేశానని, దానిని సీజ్ చేస్తామని ఆర్డీవో, తహసీల్దార్‌లు బెదిరించాడి పేర్కొన్నారు. ఆర్ఐ దగ్గర ఉండి బోరు మోటర్ కరెంట్ కనెక్షన్ తొలగించాడి వాపోయాడు. ఉపాధి నిమిత్తం రెండు సార్లు గల్ఫ్ దేశం వెళ్లి పూర్తిగా నష్టపోనని, తిరిగి ఇంటికి వచ్చి వ్యవసాయం చేసుకోని జీవనం సాగించేందుకు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేధన వ్యక్తం చేశాడు. తన బోరు బావి కరెంట్‌ను కనెక్షన్ తొలగించడంతో మనోవేధనకు గురైనా నవీన్ వెంటనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో గమనించిన వారు వెంటనే సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై తహసీల్దార్ రవికాంత్‌ను వివరణ కొరగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టగా నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో చర్యలు తీసుకునేందుకు ప్రత్నించిన క్రమంలో రైతు ఇలాంటి ఆఘాత్యానికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. యువ రైతు ఆత్మహత్య యత్నం మండలంలో చర్చానీయాంశంగా మారింది.

# సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన పెరిక లింగయ్య గురువారం అర్ధరాత్రి అస్వస్థతకు గురై శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతుండగా 108 సిబ్బంది సుల్తానాబాద్, ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైనా వైద్యంకు కరీంనగర్ తరలించే క్రమంలో లింగయ్యకు పల్స్, శ్వాస ఆగిపోయి అపస్మారక స్థితికి చేరుకోగా అప్రమత్తమైన 108 సిబ్బంది నిమ్మతి శ్రీనివాస్ కాల్ సెంటర్ ద్వారా వైద్యుల సూచన మేరకు సిపిఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. సరైన సమయంలో అతని ప్రాణాలు నిలబెట్టిన



108 సిబ్బందిని పలువురు అభినందించారు.

# బిసిలందరికి లక్షా ఆర్థిక సహాయం అందించాలి

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల లోని వారందరికి లక్షా ఆర్థిక సహాయం అందించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నర్సిం గోజు శ్రీనివాస్ లు అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మల్లేష్ పటేల్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ... బిసిలలో 136 కులాలుండగా కేవలం 15 కులాలను ఎంపిక చేయడం సరికాదని అన్నారు. ఈ పథకాన్ని బిసిల్లోని అన్ని వర్గాల అందరికి వర్తింపజేయాలని అంతేకాకుండా ఎలాంటి షరతులు లేకుండా ఆర్థిక సహాయం అందించాలని లేని పక్షంలో జాతీయ నాయకుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ఓంప్రకాష్, రాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఉచిత పాసులను సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఉచిత బస్సు పాసులను అందిస్తుందని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని జూలపల్లి ఎంపిపి కూసుమట్ల రమాదేవి అన్నారు. శుక్రవారం జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో కోనరావుపేట గ్రామానికి చెందిన దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను అందించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని పాస్ ల ఇంచార్జీ కట్ల రాజిరెడ్డి, మల్లారపంజయ, భూస రజితలు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎఎస్సై ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో అనుమతి లేకుండా నడుస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇరువురు ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# బాధిత కుటుంబానికి రెండు లక్షల ఆర్దిక సాయం అందజేత

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శనిగరం ఆంజనేయులు అనే యువకుడు గత ఏప్రిల్ నెలలో హుస్నాబాద్‌లో జరిగిన కర్ణగంటి మంజులారెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌లో ఫీల్డింగ్ చేస్తూ మరణించిన విషయం తెలిసిందే. టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా మరణించిన కారణంగా కర్ణగంటి మంజులారెడ్డి మృతుడి కుటుంబానికి ఏప్రిల్ నెలలో ఇచ్చిన 50వేల రూపాయలతో బాటుగా శుక్రవారం రోజున మరో 2లక్షల రూపాయలను అందజేసి ఆ కుటుంబాన్ని ఆర్దికంగా ఆదుకున్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం పట్ల గ్రామస్తులు మంజులారెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, మంజులరెడ్డి యువసేన అధ్యక్షులు మంద శ్రీనివాస్, సభ్యులు రవీందర్‌రెడ్డి, కక్కెర్ల అవినాష్, నరేష్,



శ్రావణ్‌రెడ్డి, సురేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన సమ్మేళనం విజయవంతం చేయండి..

*కోనరావుపేట,ప్రభాతవార్త*

ధర్మారంలో నిర్వహించే యువజన సమ్మేళనంను విజయవంతం చేయాలని బీఆర్ఎస్‌వై నాయకుడు ముష్నం జీవన్ గౌడ్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ యువజనలంతా సంఘటితం కోసం ఈ సమ్మేళనంలో చర్చిండం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం యువకులు తమ విధి,విధానల పట్ల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు విచ్చేయనున్నారని అన్నారు. ధర్మారంలోని శ్రీ శ్రీనివాస్ కళ్యాణ మండపంలో నిర్వహించే ఈ సమ్మెళానికి మండలంలోని ప్రతి ఒక్కరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు గంగసాని రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

# నా నేస్తం ట్రస్టును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు సేవాభావం పెంచుకోవాలి

## - ఎంపిపి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, సర్పంచ్

*ఎలిగేడు, ప్రభాత వార్త:*

1987 - 88 లో 10వ తరగతి విద్యార్థులు ఒక మంచి లక్ష్యంతో నా నేస్తం ట్రస్టును ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని ఎలిగేడు ఎంపిపి తానుపర్తి స్రవంతి మోహన్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య, సర్పంచ్ సింధూజ లు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మధుర ఫంక్షన్ హాల్ లో ఎలిగేడు మండల ప్రజలకు వైకుంఠ రథాన్ని అంకితం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో తమ సొంత డబ్బులను తెచ్చిస్తూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ నా నేస్తం ట్రస్ట్ పలువురి మన్ననలు పొందుతుంది అన్నారు. మండల ప్రజలు వైకుంఠ రథం లేక ఇబ్బందులు పడుతున్న సమస్యను గుర్తించి నా నేస్తం ట్రస్ట్ సభ్యులతో దాతలతో మాట్లాడి వారి సహాకారంతో శుక్రవారం వైకుంఠ రథాన్ని అందుబాటులోకి తేవడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విస్తృత పరిచి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు పొందాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మాడ కొండల్ రెడ్డి, సర్పంచ్ హర్షణపల్లి వెంకటేశ్వర్



రావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ఎలిగేడు ఉప సర్పంచ్ వెంకటేశ్వర్ రావు, సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, ఎంపివో అనిల్ రెడ్డి, నా నేస్తం ట్రస్ట్ అధ్యక్షుడు పెంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంగల్దాస్ అశోక్, మాజీ అధ్యక్షులు దేవసాని శ్రీనివాస్, కట్ల సత్యం, బూర్ల వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు సుధాకర్ రావు, వీరగోని లక్ష్మీనారాయణ, భూసారపు శ్రీనివాస్, రంగు రాములు, రమేష్, మల్లేశంతో పాటు పూర్వ విద్యార్థులు సతిసమేతంగా, దాతలు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సమస్యలను తెలుసుకున్న కాంగ్రెస్ నాయకురాలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ తెలుసుకున్నారు. శుక్రవారం గోదావరిఖనిలోని కూరగాయాల మార్కెట్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాపారులను, ప్రజలను కలుస్తూ మార్కెట్లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఆమె వెంట కార్పొరేటర్ గాదం విజయతోపాటు పలువురు నాయకులున్నారు.

# సింగరేణి కార్మికుల వెన్నంటే బిఎంఎస్

## సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు సత్తయ్య

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి కార్మికుల వెన్నంటే సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ఉంటుందని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై యూనియన్ గేట్ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బొగ్గు గని కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు మెరుగైన వేతనం, అలవెన్సులు చారిత్రాత్మకమైన ఒప్పందం చేస్తామని బిఎంఎస్ తెలిపిన విధంగా కృషి చేసిందని అన్నారు. జూన్ నెల నుంచి కొత్త జీత భత్యాల చెల్లింపులకు కోల్ మినిస్ట్రీ నుంచి ఆదేశాలు జారీ చేయించి కోల్ సెక్రటరీ ద్వారా కోల్ ఇండియా చైర్మన్‌కు, సంబంధిత సంస్థలకు ఆదేశాలు జారీ చేసేందుకు కోల్ మినిస్టర్ ప్రహ్లాద్ జోషితో బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి సంప్రదింపులు జరిపి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. వేజ్‌బోర్డు బకాయిలు సింగరేణి కార్మికులకు చెల్లించేంమదుకు యాజమాన్యంపై ఒత్తిడి తెస్తామని, త్వరలోనే చెల్లించేందుకు బిఎంఎస్ పరంగా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రప్రభుత్వ నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలు 25వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించేందుకు చర్యలు



తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంస్థ పరంగా వచ్చిన వాస్తవ లాభాలపైన 35శాతంవాటాను జాప్య చేయకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల హరిణ్, వై.సారంగపాణి, మాదాసి రవీందర్, పెంచాల వెంకటస్వామి, ఎల్లావుల కోటయ్య, పోతరబోయిన విజయ్ కుమార్, పోలు యాదగిరి, ఎర్రవెల్లి రమేష్, ఆరెల్లి వెంకట రాజం, ఆకుల కోటేష్ తదితరులున్నారు.

# కోర్టులో మందు బాబులు హాజరు-జరిమానా

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

మద్యం సేవించి మరోసారి దొరికితే జైలుకే పంపించడం జరుగుతుందని జగిత్యాల టౌన్ సిఐ నటేష్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్న 26 మంది పట్టుబడ్డట్లు ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం పేర్కొన్నారు.శుక్రవారం జగిత్యాలలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 26 మందిని పట్టుకొన్నామని వీరందరినీ కోర్టులో హాజరుపరుచగా వీరందిరికీ కోర్టు 26 వేల జరిమాన విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై పేర్కొన్నారు.వీరందరికీ సిఐ నటేష్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల్లో మీపై ఆధారపడ్డ కుటుంబాలు ఇబ్బందుల్లో పడుతాయని సిఐ అన్నారు.ఇలాంటి తప్పిదాలు మరోసారి చేసేముందు మీపై మీ కుటుంబాలు ఆధారపడ్డాయన్న విషయాన్ని మరిచిపోరాదని సిఐ నటేష్ కుమార్ హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

# సల్కునూరు ప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన

*వేములపల్లి జూన్ 23 ప్రభాతవార్త*

అందుబాటులో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని సల్కునూరు గ్రామపంచాయితీ సర్పంచ్ అంకెపాకరాజు, ఎంపిటిసి గడ్డం రాములమ్మవెంకన్నయాదవ్ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల ం సల్కునూరు గ్రామంలోరూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేయనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి అసిస్టెంట్ ఇంజనీరింగ్‌చిల్లంచర్ల ఆదినారాయణ, మహాత్మాగాంధీ జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అంకెపాక జనార్థన్‌లతోపాటు గ్రామపంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమీకృత మార్కెట్ ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వినతి

*దేవరకొండ,23జూన్,ప్రభాతవార్త:*

పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ యార్డు నిర్మాణం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని డిఐఈవో కార్యాలయంలో సూపరిండెంట్ జ్యోతికి వినతి పత్రం అంజేశారు.ఈ సందర్భంగా కళాశాలలో మార్కెట్ నిర్మాణం జరిగితే భావితరాల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. వినతి పత్రం అందజేసినవారిలోఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ, జమీర్ ఉన్నారు.

# ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

## - నెహ్రూ యువకేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ వెంకటరాంబాబు

చొప్పదండి ప్రభాతవార్త:



గ్రామాల్లో ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు నిర్మించుకుని భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలని నెహ్రూ యువకేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ వెంకటరాంబాబు కోరారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని భూపాల పట్నం, రుక్మాపూర్, చాకుంట, కొలిమికుంట గ్రామంలో నెహ్రూ యువకేంద్ర ఆద్వర్యంలో జలశక్తి అభియాన్ క్యాచ్‌ది రేన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటరాంబాబు మాట్లాడుతూ గ్రామ ప్రజలు, యువజన సంఘాల సభ్యులు సమన్వయంతో జలశక్తి అభియాన్‌ను విజయ వంతం చేయాలని కోరారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో నీటి నిర్వహణ కల్పించేందుకు ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు అనేక కార్యక్రమాలు తీవ్ర నీటి ఎదుర్కొంటున్న ప్రాంతాలలో భూగర్భ జలాలు పెంపొందించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పతిష్టంగా తీసుకుంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మండల ప్రజలను కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలు నీటి వినియోగంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో యువజన సంఘాల సభ్యులు చల్ల అనూష్, రాకేష్, సాయి, రాజు, సంపత్, కళా కారులు వడ్లకొండ అనిల్, వల్లాల వాణి, కామెన శ్రీనివాస్, మామిండ్ల పద్మవతి, గసికంటి సంధ్య, కంసాని ఉదయ సుమింద మౌనిక, కొంకటి తిరుపతి, దేవుని శ్రీతని గుండెల్లి కొమల, దొగ్గల రాజు, రావుల తిరుపతి, మహ్మద్ ఆసియా, రావుల సాయికుమార్, శనిగరం బాబీ, బైకి తిరుపతి, తదితరులు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి ప్రభుత్వ ఉపాధ్యాయుల చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి చరణ్ గత కొద్ది రోజుల క్రిందట చొప్పదండి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబనికి కాట్నపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ బృందం ఐదువేల రూపాయల నగదును మృతుని తల్లికి అందజేశారు. చరణ్ మృతిపట్ల వారు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి సంతపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాని రవీందర్, ఉపాధ్యాయులు పుదరి లక్ష్మణ్, నాగుల రవీందర్, మూల సునిత, నర్సింగోజు శ్రీనివాసచారి, రాచకట్ల రాజ్‌కుమార్, దూలం చంద్రశేఖర్‌గౌడ్, సిహెచ్ చంద్రశేఖర్, ఫార్జాన, బాలరాజు, యాకుబ్‌పాషా, కాల్వ శంకర్, తదితరులు పాల్గోన్నారు.

# స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ తుదిదశ పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ తుదిదశ పోటీలకు ఎంపికయ్యారని సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య డైరెక్టర్ పి.ఆర్. రవికుమార్‌లు తెలిపారు. ఈ మేరకు సైనిక్ స్కూల్‌కు చెందిన కె. నరేష్ 10వ తరగతి, కె. హోమ్‌రాజ్ 10వ, జి. విలోహిత్ 9వ, కె.ప్రజ్ఞాన్ విశ్వాస్ 8వ తరగతి బృందం తయారు చేసిన ప్రాజెక్టు గ్రాంట్ ఫినాలె పోటీలకు ఎంపికైంది. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్కూల్ ఇన్నోవేషన్ చాలెంజ్ స్వీకరించిన 13670 ఆలోచనలో 70 మాత్రమే తుదిపోటీకి ఎంపిక చేశారు. వాటిలో రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు తయారు చేసిన ప్రాజేక్టు ఏకాక్ హెల్మెట్ ఎంపిక కావడం గర్వకరణమని వారు తెలిపారు. ఈ ప్రాజేక్టు ఎంపికలో తయారు చేయడంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని గౌతమి క్రిష్ణకుమారి గైడ్‌గా వ్యవహరించి వారి ప్రతిభకు వారి సృజనత్మకతను వెలికి తీసి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ ప్రాజేక్టు ఉద్దేశం హెల్మెట్ దరించిన వాహాన దారుడికి ప్రమాదం జరిగినప్పుడు అతని లైవ్ లోకేషన్‌తోపాటు ఆక్సిడెంట్ అలార్టు మేసేజ్, హాస్పి టల్‌కు, పోలీస్‌స్టెషన్‌కు, ఎమర్జెన్సీ కాం టాక్టు నెంబరుకు మేసెజ్ వస్తుంది ఈనెల 19నుండి 21 వరకు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంకు, కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇన్‌స్టూట్ రాజేంద్రనగర్ హైద్రాబాద్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన బూట్ క్యాంపు గ్రాండ్ ఫినాలె కార్య క్రమంలో వీరు పాల్గోని ఆకట్టుకునే విదంగా ప్రాజేక్టును ప్రదర్శించి పలువురు ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గైడ్‌గా వ్యవహరించిన ఉపాధ్యాయిని గౌతమికృష్ణ కుమారిని సైనిక్ స్కూల్ డైరెక్టర్ పి.ఆర్. రవికుమార్, ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్యలు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# ఆరోగ్యలక్ష్మిని తనికి చేసిన ఎంపిపి

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో ప్రతిష్టాత్మకంగా చెపడుతున్న ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని ఎంపిపి చిలుక రవీందర్ శుక్రవారం ఆకస్మికంగా తనికి చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్బిణి స్త్రీలకు అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేసి మంచి పోషక ఆహారాన్ని అందించడం హర్షనియమన్నారు. ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన గర్బిణీ స్త్రీలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించారు .ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, మెడికల్ ఆఫీసర్ డా. రమాదేవి, సి.హెచ్.ఒ ప్రసాద్, పలువురు వైద్య సిబ్బంది అంగన్‌వాడి సిబ్బంది పాల్గోన్నారు.

# అక్షయ పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపిక

## - విద్యార్థినిని అభినందించిన ఎస్సై ఉపేంద్రచారి

చొప్పదండి ప్రభాతవార్త:



దక్షిణ భారత దేశంలో విద్యారంగంలో అగ్రగామిగా నిలిచిన చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతిలో ప్రవేశానికి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన అక్షయ పాఠశాల విద్యార్థి ముద్దం ప్రసన్న ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ తమ్మిడి కనకరాజు, ప్రిన్సి పాల్ తమ్మడి శ్రీమతి తెలిపారు. ఈ మేరకు చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి విద్యార్థి ముద్దం ప్రసన్నను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పాఠశాలనుండి నవోదయకు ఎంపిక కావడం హర్షనియమని అన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశలోనే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఉపాధ్యాయుల సూచనల మేరకు విద్యా రంగంలో రాణించి భవిష్యత్తులో స్థిరపడాలని సూచించారు. ఉపా ధ్యాయులకు తల్లిదండ్రులకు కీర్తిని గడించి పెట్టాలని కోరారు. ఈ కార్య క్రమంలో నవోదయ శిక్షణ ఉపాధ్యాయులు సాగర్, పాల్గోన్నారు.

# ఎమ్మెల్యేల అసమర్ధతతోనే గర్శకుర్తి మండల కేంద్రంగా ఏర్పడలేదు

## -టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం

గంగాధర ప్రభాతవార్త:

మండల పరిధిలోని గర్శకుర్తి గ్రామం మండల కేంద్రంలో ఏర్పడక పోవడానికి కారణం ఇక్కడ అసమర్ధత ఎమ్మెల్యేలే అని టిపిసిసి అధికార ప్రతినిధి చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జ్ మేడపల్లి సత్యం అన్నారు. గర్శకుర్తి గ్రామం మండల కేంద్రం ఏర్పాటు చేయాంటూ గత 55 రోజులుగా కొనసాగుతున్న నిరాహార దీఓకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్శకుర్తి గ్రామానికి బౌగోళికంగా అన్ని హంగులతో మండల కేంద్రం ఏర్పాటుకు అర్హత కలిగి ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం మండల కేంద్ర ఏర్పాటులో నిర్లక్ష్యం చూపుతే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మూడు నెలల్లో మండల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పురమల్ల మనో హర్, రామిడి రాజిరెడ్డి, చిప్ప లావణ్య, చక్రపాణి, బట్టు లక్ష్మి, నారాయణ, రుద్ర మల్లేశం, శంకరయ్య, శ్రీదర్, గుండ రాజేశం, పాల్గోన్నారు.



# ప్రైవేటు పాఠశాలల దోపిడీని అరికట్టాలి...

## - మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం...

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన మొదలైంది. పట్టణంలో గల ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థుల అవసరాలను వ్యాపారంగా విద్యను వ్యాపారంగా చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు, ప్రతి స్కూల్లో బలవంతంగా అడ్మిషన్ ఫీజు, ప్రభుత్వ నియంత్రణ లేని ఫీజులు, యూనిఫామ్‌లు, బెల్టు పుస్తకాలు వారి వారి స్కూల్లో మాత్రమే కొనుగోలు చేయాలని పిల్లల ద్వారా తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. విద్యను విద్యాకు సంబంధించి జరుగుతున్న వ్యాపారలపైన చర్యలు తీసుకోగలరు. పేద మధ్య తరగతి జీవితాలతో విద్యపై జరుగుతున్న వ్యాపారాలను చూస్తే భయమౌతుంది కాబట్టి సంబంధిత అధికారులు ప్రైవేట్ స్కూల్‌లపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు నాగుల రాములుగౌడ్, కె.గోపాల్, విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష



### రాష్ట్రంలో 45 లక్షల మందికి పెన్షన్లు

### మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 7వ వార్డు ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు కొండేటి ఏడుకొండలు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో శుక్రవారం తన అనుచరులతో కలిసి చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే రాష్ట్రంలో ఆకలి, దారిద్ర్యాలు లేకుండా రూపుమాశాయన్నారు. దేశంలో నేటికీ రెండు పూటలా తిండి తింటున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో నేటికీ ఎన్నో గ్రామాల్లో విద్యుత్ లైన్లు లేక ప్రజలు విద్యుత్ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. దేశంలో అత్యధికంగా 45 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పెంచింది కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ పార్టీవారేనన్నారు. సూర్యాపేటకు మెడికల్ కాలేజి, మినీ ట్యాంక్‌బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు వేసిన ఓట్ల ద్వారానే వచ్చాయన్నారు. మూసీ ప్రాజెక్టుకు మహర్దశ కల్పించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సూర్యాపేట పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. పార్టీలో చేరిన వారికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఏడుకొండలు ఆధ్వర్యంలో సుమారు 200 మంది బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సత్యనారాయణ, బాలసైదులు, భరత్ మహాజన్, జానీ, శ్రీనివాస్, సతీష్‌యాదవ్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి

### బీజేపీ కార్యకర్తకు సొంత నిధులనుండి లక్ష రూపాయల చేయూత

**పెన్‌పహాడ్, జూన్ 23, ప్రభాతవార్త :** పార్టీ ఏదైనా హామీ ఇస్తే నెరవేర్చడంలో తనకు తానే సాటి అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి నిరూపించారు. అందులో బాగంగానే మండల పరిధిలోని మాచారం ఎస్సీ కాలనికి చెందిన బీజేపీ గ్రామశాఖ కార్యదర్శి చిత్రం శ్రీకాంత్ 2020 వ సంవత్సరంలో ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చిన గేదెల యూనిట్‌కు నిధులు 4లక్షలు మంజూరు కాగా మహారాష్ట్రకు చెందిన గేదెలను సంబంధిత అధికారులు కొనుగోలు చేయించారని కానీ ఆ గేదెలు కొనుగోలు కొద్ది రోజులకే ఇక్కడి వాతావరణం పడకపోవడంతో రెండు గేదెలు మృతి చెంది తాను నష్టపోయాయని గత ఫిబ్రవరిలో మాచారం గ్రామంలోని కంటి వెలుగు కార్యక్రమానికి విచ్చేసిన మంత్రితో తన బాదను వెల్లబుచ్చగా తన పార్టీకి చెందిన కార్యకర్త కాకపోయినా తన సొంత నిధుల నుండి 2 లక్షల రూపాయలు ఇస్తానని అనాడు హామీ ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం చిత్రం



శ్రీకాంత్‌కు లక్షరూపాయలు నగదు రూపంలో అందించి మిగిలిన లక్ష రూపాయలు మరో రెండు నెలల్లో అందిస్తానని తెలిపారు. దీంతో శ్రీకాంత్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, సర్పంచ్ బొల్క సైదమ్మ, బొబ్బయ్య, పీఎసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, నాయకులు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి,ఇటుకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జూలై 1న పబ్లిక్ సర్వీస్ పరీక్షలు

### - భువనగిరి డివిజన్‌లో 70 పరీక్ష కేంద్రాలు

### - పరీక్షలకు ఏర్పాటు పూర్తి: అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:** జూలై 1వ తేదీన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-4 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జూలై 1వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుండి 5:00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఇందు కోసం జిల్లాలో మొత్తం 70 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భువనగిరి డివిజన్‌లో ఈ పరీక్షకు సుమారుగా 19,800 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి ఆభరణములు కానీ, షూస్ గాని ధరించరాదని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్, కాలిక్యులేటర్ తీసుకొని రావడానికి వీలు లేదని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు టీఎస్పీఎస్సీ వెబ్ సైట్ నుండి ఆడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకొని, అడ్మిట్ కార్డ్‌తో పాటుగా ఏదైనా గుర్తింపు కార్డును పరీక్ష కేంద్రంకు తీసుకొని రావాలని తెలిపారు.

# ఉద్యమ కారులవి త్యాగాలు.. ఉద్యమ ద్రోహులవి భోగాలు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి



**తిప్పర్తి, జూన్ 23, ప్రభాతవార్త:** ఉద్యమకారులవి త్యాగాలు ఉద్యమ ద్రోహులవి భోగాలు అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి అన్నారు. తిప్పర్తిలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల పేరిత ప్రభుత్వ ధనంతో ముఖ్యమంత్రి కెసిఆర్ 20రోజుల పాటు నానా హంగామా చేసిండు తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఏ మేరకు నెరవేర్చాడని ఈ ఉత్సవాలు? ప్రభుత్వం ధనం వెచ్చించి జరిపిన ఉత్సవాలలో, తెలంగాణ సాధనలో భాగస్వాములైన అన్ని వర్గాల వారికి ప్రాధాన్యత ఇచ్చాడా? అధికారులతో, సొంత పార్టీ నాయకులు కార్యకర్తలు తప్ప ఉద్యమకారులు, సామాన్య ప్రజలు ఉత్సవాలలో పాల్గొన్నారా? నీళ్ళు, నిధులు, నియామకాల కొరకే దశాబ్దాల పాటు తెలంగాణ ఉద్యమం జరిగింది. సాధించిన తెలంగాణలో మాయ మాటలు తప్ప తెలంగాణ ప్రగతి కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నిజాయితీ, దమ్ము ఉంటే విద్య, ఉద్యోగ ఉపాధి, రంగాలలో కెసిఆర్ ప్రభుత్వం సాధించిన ప్రగతి ఉత్సవాలను ఉస్మానియా, కాకతీయ క్యాంపస్‌లలో విద్యార్థి, నిరుద్యోగ యువకులతో నిర్వహించండి దశాబ్ది ఉత్సవాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ పక్కన పాల్గొంటున్న వారిని చూస్తుంటే ముఖ్యమంత్రికి సిగ్గుగా అనిపించకపోవచ్చు కానీ ఆచార్య జయశంకర్, కాలోజి, కొండా లక్ష్మణ్‌బాపూజి మరియు తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరుల ఆత్మలు క్షోభిస్తూ ఉంటాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి చూస్తుంటే ఉద్యమ కారులు త్యాగాలు చేస్తే ఉద్యమ ద్రోహులు భోగాలు అనుభవిస్తున్నారు. కెసిఆర్ ఉద్యమం సమయంలో అన్నట్లు కాపలా కుక్కలా ఉంటాను. మాట తప్పితే రాళ్ళు తీసుకొని కొట్టండి అనే పరిస్థితి దాపురించినట్లుందన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జూన్ 23 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొ ని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిఎస్పీగా పదోన్నతి పొందిన సీఐ విఠల్‌రెడ్డి



**మర్రిగూడ, జూన్ 23 ప్రభాతవార్త :** నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న విఠల్‌రెడ్డి డిఎస్పీగా పదోన్నతి పొందారు. శుక్రవారం పోలీస్ ఉన్నతాధికారుల నుండి పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు. డిఎస్పీగా పదోన్నతి పొందిన విఠల్‌రెడ్డికి మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విఠల్‌రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో తను చూపిన శ్రద్ధ, క్రమశిక్షణల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పదోన్నతి కల్పించిందన్నారు.

# నేటి నుండి భట్టి పాదయాత్ర

**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు సూర్యాపేట నియోజకవర్గంలో సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నిర్వహించనున్నట్లు టిపిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ముందస్తుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించాల్సిన పాదయాత్ర భట్టి విక్రమార్క అనారోగ్య కారణాలతో ఒక రోజు ఆలస్యంగా పాదయాత్ర ప్రారంభవుతుందని ఆయన తెలిపారు. పాదయాత్ర సూర్యాపేట రూరల్, పట్టణ, చివె ్వంల మండలాల్లోని కొన్ని గ్రామాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. 25న పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేశామని, ఈ సమావేశానికి పార్లమెంట్ ఇంచార్జి రోహిత్ చౌదరి, ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షుడు హనుమంతరావు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

